## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది.26-06-2006 సోమవారము మధ్యాహ్నం: 2.00 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 17-06-2006.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా

**1/65-** ది.29-05-2006 సోమవారము ఉదయం గం.10.30 నిIIలకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

**2/66-** విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు

3/67- ది.6.3.2006వ తేది గల శ్రీమతి యం.సుగుణ, సెకండరీ గ్రేడ్ టీచరుగా మన కార్పొరేషన్ వి.యం.ఆర్.ఆర్. యు.పి.స్కూల్ నందు పనిచేస్తున్నారు. తమ భర్త హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారనియు, తమ కుటుంబము కూడా అచ్చట ఉన్నందున తాము హైదరాబాద్ నగరపాలక సంస్థకు బదిలీను కోరుచున్నాననియు తెలుపుతూ తదుపరి చర్య తీసుకొనవలసినదిగా కోరియున్నారు.

వారి యొక్క అర్జీను మానవతా దృక్పదంతో పరిశీలించి న్యాయం చేయవలసినదిగా కోరియున్నందున వారి అర్జీను బదిలీకు అభ్యంతరము లేదని ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసినదిగా కోరుతూ వ్రాయబడిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.
(ఆర్.సి.కె3-21649/2006)
(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.1027, తేది.29.3.2006 మరియు తీర్మానము నెం.6, తేది: 29-05-2006 లందు పై అంశమును వాయిదా వేయడమైనది.)

4/68 - ది.18-2-2006న గల ప్రభుత్వము వారి లేఖ నెం.17375/K2/2005-2 మరియు ది.7-3-2006న గల నెం.11758/K2/2003/2002ల ద్వారా

1. గుడివాడ పురపాలక సంఘములో సెకండరీ గ్రేడు టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి కె.వి.రమణ గారు తమ భర్త రైల్వేలో విజయవాడలో పనిచేస్తున్నారనియు తాము గుడివాడలో ఉన్నామనియు అందువలన తమను,
2. విజయవాడ రూరల్ మండలం, ఎనికేపాడులో జిల్లా పరిషత్ స్కూల్‌లో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి కె.ఉషారాణి గారిని

విజయవాడ నగరపాలక సంస్థలో బదిలీ చేయవలసినదిగా కోరిన అర్జీలపై కౌన్సిలు వారి తీర్మానముతో పంపవలసినదిగా కోరియున్నారు. మన కార్పోరేషనులో ఖాళీగా పోస్టులు కలవు. అందువలన సదరు అర్జీలను అంగీకరిస్తూ తీర్మానము చేయవలసినదిగా కోరుచూ, వ్రాయబడిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.(ఆర్.సి.కె3-21372/2006)
(కార్పొరేషన్ వారి తీర్మానము నెం.1028, తేది.29.3.2006 మరియు తీర్మానము నెం.7, తేది: 29-05-2006 లనందు పై అంశమును వాయిదా వేయడమైనది.)

5/69- ది.9-3-2006 తేది గల ఆర్.సి.నెం.4605/2006/జె3 లేఖ ద్వారా కమీషనరు మరియు డైరెక్టరు, మున్సిపల్ పరిపాలనా వారు, కృష్ణా జిల్లా ఎ.కొండూరు మండలం, కొత్తూరు గ్రామములో ఎలిమెంటరీ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి కె.లక్ష్మీగారు తమ భర్త పోలీసు శాఖలో విజయవాడలో పనిచేస్తున్నందున తమను స్పౌస్ కేసు క్రింద విజయవాడకు బదిలీ చేయవలసినదిగా కోరిన దరఖాస్తుపై మన కార్పోరేషన్ యొక్క అభిప్రాయమును కోరియున్నారు.

మన కార్పోరేషన్‌లో టీచరుల కొరత ఉన్నందున సదరు దరఖాస్తును పరిశీలించవచ్చును. సదరు విషయముపై తగు నిర్ణయము కొరకు కార్పోరేషన్ వారి ముందుంచుచూ తగు నిర్ణయము చేయవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.(ఆర్.సి.కె3-22261/2006)
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.9, తేది.29.5.2006 నందు వాయిదా వేయడమైనది.)

6/70- మున్సిపల్ పరిపాలన మరియు అర్బన్ డెవలప్‌మెంట్ విభాగము వారు తమ మెమో నెం.5751/కె2/2006, ది.23-03-2006 తేది గల లేఖ ద్వారా జువ్వన్నపూడి మండల పరిషత్ ప్రైమరీ స్కూలు, పెదపారుపూడి మండల్, కృష్ణాలో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీ పి.భాను ప్రకాశరావు గారు తమ తల్లి తండ్రుల వైద్య చికిత్స కొరకు విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ కోరియున్నారనియు సదరు దరఖాస్తుపై మన కార్పోరేషన్ వారి రిమార్కులనుకోరియున్నారు.

ప్రస్తుతము మన కార్పోరేషన్‌లో టీచరుల కొరత వున్నందున సదరు దరఖాస్తును ప్రభుత్వము వారికి సిఫార్సు చేయు విషయముపై తగు నిర్ణయము చేయవలసినదిగా కార్పోరేషన్ వారిని కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె3-23853/2006).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.58, తేది: 29-05-2006 నందు వాయిదా వేయడమైనది)

7/71- మున్సిపల్ పరిపాలన మరియు అర్బన్ డెవలప్‌మెంట్ విభాగము వారు తమ మెమో నెం.3544/కె2/2006-1, ది.23-02-2006 తేది గల లేఖ ద్వారా కృష్ణా జిల్లా, పమిడిముక్కల సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి ఎం.లలిత గారు తమ భర్త విజయవాడలో పనిచేస్తున్నారనియు తమను విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ చేయవలసినదిగా కోరియున్నారనియు సదరు దరఖాస్తుపై మన కార్పోరేషన్ వారి రిమార్కులను కోరియున్నారు.

ప్రస్తుతము మన కార్పోరేషన్‌లో టీచరుల కొరత వున్నందున సదరు దరఖాస్తును ప్రభుత్వము వారికి సిఫార్సు చేయు విషయముపై తగు నిర్ణయము చేయవలసినదిగా కార్పోరేషన్ వారిని కోరుచున్న ఆఫీసు వారి సూచనను చదవడమైనది. (ఆర్.సి.కె3-25209/2006).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.60, తేది: 29-05-2006 నందు వాయిదా వేయడమైనది)

8/72- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన పాఠశాలలకు బదిలీ కోరుతూ జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ టీచర్లు గతములో పెట్టుకున్న దరఖాస్తులపై స్పౌస్ కేసు క్రింద ఎన్నుకొనబడిన దరఖాస్తుదారులు 26 మందిని ప్రభుత్వమునకు ఈ ఆఫీసు లేఖ ఆర్.సి.కె3-3014/2003, తేది.27-6-2005 ద్వారా సిఫార్సు చేయటమైనది.

వీరిలో కొందరు దరఖాస్తులపై ప్రభుత్వము వారి నుండి ఈ ఆఫీసు వారి రిమార్కులను కౌన్సిల్ ఆమోదముతో పంపవలసినదిగా కోరియున్నారు. వారి యొక్క వివరములు జతపరచిన జాబితాలో ఇవ్వడమైనది. పై 26 మంది ఉపాధ్యాయుల ధరఖాస్తులను ఇదివరకే సిఫార్సు చేసి యున్నందున, వారి ధరఖాస్తులను కూడా ప్రభుత్వము (ఎం.ఎ.డిపార్ట్‌మెంట్) వారికి సిఫార్సు చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు సూచనలను ఆమోదించవలసినదిగా కోరడమైనది (లిస్టు జతపర్చడమైనది). (ఆర్.సి.కె3-35968/2003).
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.62, తేది.29.5.2006 నందు పై అంశమును వాయిదా వేయడమైనది.)

9/73- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 49వ డివిజనులోని పాత రాజరాజేశ్వరి పేటలో నగరపాలక సంస్థ 1992వ సంవత్సరములో 143 మందికి 35 గజాలు చొప్పున కేటాయించిన యిండ్ల ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయుటకు తగు చర్యలు తీసికొనవలసినదిగా 49వ డివిజను కార్పోరేటరు శ్రీ డి.శంకర్ గారు ది. 25-2-06 న గల తన ప్రతిపాదనలో కోరియున్నారు. ఈ విషయమై ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ సి.ఆర్. నెం.936, ది.3-3-06న గల తీర్మానము నందు తీర్మానించడమైనది. ఈ విషయమై టి.పి.యస్.-1 గారు తమ రిమార్కులలో సదరు పాత రాజరాజేశ్వరి పేట అర్బన్ ల్యాండ్ సీలింగ్ వారి ఆధ్వర్యములో మిగులు భూమిగా వున్నందున, గవర్నమెంటు పర్మిషన్ పొందిన పిమ్మట కేటాయించిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయుటకు తదుపరి చర్యలు తీసుకొనబడునని తెలియపరచుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(G1-27160/2006)

10/74- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 54వ డివిజన్ వడ్డెర కాలనీ నందు వడ్డెర కాలనీకి సంబంధించి 113 కాలనీవాసులు సుమారు 1000 మంది నివాసముంటున్నారనియూ, గతములో కార్పొరేషన్ వారి ఖాళీ స్థలములో శ్రీశ్రీశ్రీ గంగానమ్మ వారి దేవస్థానం నిర్మించుకున్నారనియు, దానికి అయినటువంటి మొత్తము ఖర్చు వారి సొంత నిధులతో నిర్మాణం చేపట్టడం జరిగినదనియూ ప్రస్తుతము పెరుగుచున్న జనాభా దృష్ట్యా ఆ ప్రాంతములో శుభ కార్యములు జరుపుకొనుటకు సరైన వసతులు లేక రోడ్ల మీదనే శుభకార్యములు చేసికొనలేక అనేక యిబ్బందులు పడుచున్నారనియు, వేల రూపాయలు అద్దె చెల్లించి కళ్యాణ మండపము అద్దెకు తీసికొనే ఆర్థిక స్తోమత వారికి లేనందున సదరు గంగానమ్మ దేవస్థానము ప్రక్కన గల 300 చ.గ. కార్పొరేషన్‌కు చెందిన ఖాళీ స్థలములో కళ్యాణ మండపము నిర్మించుకొనుటకుగాను సదరు కార్పొరేషన్ వారి స్థలమును కేటాయించవలసినదిగా శ్రీ వై.రమణా రావు గారు, 52వ డివిజన్ కార్పొరేటర్ తన ప్రతిపాదనలో కోరియున్నారు. ఈ విషయమై సి.ఆర్.నెం.839, ది.30-1-06 నందు ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది. ఈ విషయమై టి.పి.యస్.-2 గారు తమ రిమార్కులలో సదరు ప్రతిపాదిత కార్పొరేషన్ స్థలమునకు కార్పొరేషన్ వారిచేత ఫెన్సింగ్ వేయబడి యున్నదనియు, మరియు జి.ఓ.ఎం.యస్.72, ది.20-2-02 నందు గల గవర్నమెంటు ఉత్తర్వుల ప్రకారము లే-అవుట్‌లోని రిజర్వుడు ఖాళీ స్థలమును నిర్దేశించిన ఉపయోగమునకు కాకుండా మరి యే ఇతర వినియోగము నకు ఉపయోగించుటకు కేటాయించకూడదని తెలియపరచినందున, యీ విషయమై సమాచారము నిమిత్తము కార్పొరేషన్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.జి1-27161/2006).

11/75- విజయవాడ నగరపాలక సంస్థ నందు ఇంజనీరింగు విభాగము నగరము నందు గల మంచినీటి పథకములు అమలు చేయుట, రక్షిత మంచినీటి నిర్వహణ, భూగర్భ మురుగునీటి పారుదల పథకములు అమలుచేయుట, భూగర్భ మురుగునీటి పారుదల యొక్క నిర్వహణ, రహదారులు, భవనసముదాయములు, వ్యాణిజ్య సముదాయములు, క్రీడా ప్రాంగణములు, విధ్యుత్ దీపములు, ఉద్యానవనములు మొదలగునవి నిర్మించుట మరియు వాటి నిర్వహణ చేపట్టుట, నగర పారిశుద్యమునకు సంబంధించిన వెహికల్ డిపో నిర్వహణ, చెత్తను శుద్ధిచేయు కర్మాగారములు యొక్క పర్యవేక్షణ మొదలగు పనులను చేపట్టుట మరియు పర్యవేక్షించుట జరుగుచున్నది. మరియు పెద్ద కట్టడములు అనగా వంతెనలు, జంతు వధశాల, కూరగాయల వ్యర్థ పదార్ధములతో బయోగ్యాస్ తయారు చేయు కర్మాగారములు మొదలగునవి ఇంజనీరింగు విభాగము యొక్క పర్యవేక్షణలో నిర్మించుట మరియు నిర్వహణ జరుగుచున్నది. పై పనులు చేపట్టుటకు గాను ముందుగా సర్వే చేయుట, భూమి అంతర్భాగ పరిశోధన చేయుట, డిటైల్డ్ ఇన్వెష్టిగేషన్ చేయుట, అంచనాలు తయారు చేయుట, డ్రాయింగులు తయారు చేయుట, టెండర్లు పిలుచుట, టెండర్లు విశ్లేషించుట టెండర్లను ఫైనలైజేషన్ చేయుట, పనులను పర్యవేక్షించుట, పనులకు సంబందించిన బిల్లులు తయారు చేయుట, కంప్లీషన్ ప్లానులు తయారు చేయుట, కంప్లీషన్ రిపోర్టులు తయారు చేయుట, తదుపరి నిర్వహణ చేపట్టుట, నిర్వహణకు సంబందించిన బడ్జెట్ తయారుచేయుట, ప్రాజెక్ట్ రిపోర్టులు తయారుచేయుట, క్వాలిటి కంట్రోల్ టెస్ట్‌లు చేపట్టుట మొదలగు ప్రక్రియలు ఇంజనీరింగు

విభాగము నందు జరుగును. ప్రస్తుతము ఇంజనీరింగు విభాగము నందు ఈ క్రింద పేర్కొనబడిన విధముగా సిబ్బంది కలరు.

1. చీఫ్ ఇంజనీరు -- 1
2. సూపరింటెండింగ్ ఇంజనీరు -- 1
3. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు -- 4
4. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు -- 10
5. అసిస్టెంట్ ఇంజనీర్లు -- 33

పైన పేర్కొనబడిన సిబ్బంది 1999-2000 నుండి మార్పులేకుండా ఉన్నది. కాని 1999-2000 నుండి ఇప్పటి వరకు నగరపాలక సంస్థ షుమారు రూ.33 కోట్లతో మురుగునీటి పారుదల పధకము అమలు చేయుట జరిగినది. షుమారు రూ.20 కోట్ల రూపాయలతో రక్షిత మంచినీటి పధకమును అమలుచేయుట జరిగినది. ఇవి కాక షుమారు రూ.50 కోట్ల రూపాయలతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను అబివృద్ధిచేయుట జరిగినది. తదుపరి నగరపాలక సంస్థ కు జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం పధకము క్రింద 2005-2006 సంవత్సరమునకుగాను రూ. 92.00 కోట్లను మంజూరు చేయుట జరిగినది. తదుపరి రాబోవు 7 సంవత్సరములకు వివిధ సెక్టారుల యందు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను అభివృద్దిచేయుటకు కేంద్ర ప్రభుత్వమువారు జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం పధకము క్రింద తగినంత నిధులను మంజూరు చేయుదురు. కావున ఈ నిధులతో పనులను పూర్తి చేయుటకు మరియు అభివృద్దిపరచిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్వహణ చేయుటకు అదనముగా ఇంజినీరింగ్ సిబ్బంది అవసరము.

కావున వివిద స్థాయిలో ఇంజినీరింగ్ సిబ్బందిని ఈ క్రింది విధముగా ప్రతిపాదించడమైనది.

1. సూపరింటెండింగ్ ఇంజినీరు -- 2
2. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు -- 6
3. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (సివిల్) -- 16
4. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఎలక్ట్రికల్) -- 2
5. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు -- 8
6. అసిస్టెంట్ ఇంజినీర్లు -- 24
7. డ్రాఫ్టు మెన్ స్పెషల్ గ్రేడ్ -- 1
8. డ్రాఫ్టు మెన్ గ్రేడ్ - 1 -- 6
9. డ్రాఫ్టు మెన్ గ్రేడ్ - 2 -- 6
10. వర్క్ ఇన్‌స్పెక్టర్స్ -- 30
11. సూపరింటెండెంట్స్ -- 6
12. సీనియర్ అసిస్టెంట్స్ -- 6
13. జూనియర్ అసిస్టెంట్స్ -- 6
14. కంప్యూటర్ ఆపరేటర్లు -- 8
15. అటెండర్లు -- 8

పైన పేర్కొనబడిన సిబ్బందిని JNNURM ప్రాజెక్టు క్రింద చేపట్టిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయుటకు మరియు సమర్ధవంతముగా నిర్వహించుటకు అవసరము. రూ.4.00 కోట్లకు పైబడిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులను సమర్ధవంతముగా నిర్వహించుటకు ఒక డివిజను (ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు) సిబ్బంది అవసరం మరియు రూ.6.00 కోట్ల విలువగల పనులను చేపట్టుటకు కూడా ఒక డివిజను (ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు) సిబ్బంది అవసరం ఉన్నది. భవిష్యత్తులో వాటర్ సప్లయి మరియు యు.జి.డి. ప్రాజెక్టు పనులు చేపట్టుటకు మరియు సమర్ధవంతముగా నిర్వహించుటకు ఒక సూపరింటెండింగ్ ఇంజినీరు పోస్టుతోసహా తగినంత సిబ్బంది అవసరం కూడా ఉన్నది. ఈ పథకములు సమర్ధవంతముగా నిర్వహించుటకు ఒక సూపరింటెండింగ్ ఇంజినీరు మరియు ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు వారితో పాటు తగినంత సిబ్బంది అవసరం.

వెహికల్ డిపో, ట్రాన్స్‌పోర్టేషన్, సాలిడ్‌వేస్ట్ మరియు సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంటు ద్వారా నిర్మించిన కర్మాగారములు సమర్ధవంతముగా నిర్వహించుటకు ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, వారితో పాటు తగినంత సిబ్బంది అవసరం.

నగరపాలక సంస్థలో ఇంజినీరింగ్ విభాగములో సమర్ధవంతముగా డిజైన్లు, ఎస్టిమేట్స్, ప్రాజెక్టు రిపోర్టులు తయారుచేయుటకు ఒక డిజైన్ విభాగము అవసరము ఉన్నది. దీనికి ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, వారితో పాటు తగినంత సిబ్బంది అవసరం ఉన్నది.

పైన పేర్కొనబడిన అదనపు ఇంజినీరింగ్ సిబ్బందిని JNNURM & APURMS Project లు పూర్తి అగు వరకు తాత్కాలికముగా నియమించవలసిన అవసరం ఉన్నది. ఈ అదనపు సిబ్బందిని నియమించుట వలన నగరపాలక సంస్థకు ఒక సంవత్సరమునకు రూ.140.00 లక్షలు ఖర్చు అగును. ఈ సొమ్మును JNNURM పథకము నుండి ఖర్చు చేయవచ్చును. పైన పేర్కొనబడిన తాత్కాలిక సిబ్బందిని నియమించుటకు ప్రభుత్వం వారిని కోరుటకు ఈ విషయము కౌన్సిలు వారి అనుమతి కోరుతూ కౌన్సిలు వారి ముందుంచడమైనది. (Rc.E9-10196/2006)

**12/76–** విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ రోడ్లను బి.టి.తో అభివృద్ధి చేయుటకు అంచనాలను తయారు చేయడమైనది మరియు టెండర్లు పిలవడమైనది. అంచనాలలో పొందుపరచిన బిట్‌మెన్ రేట్లు రోజు రోజుకి పెరుగుచున్నందున హాట్‌మిక్స్ కాంట్రాక్టర్లు ఎవ్వరూ కూడా టెండర్లు వేయుటకు ముందుకు రావడం లేదు. ప్రభుత్వము జి.ఓ.యం.యస్.నెం.**35**, టి. ఆర్.అండ్ బి, తేది:**28-02-2006** నందు రూ.**50.00** లక్షల పైబడిన కాంట్రాక్టు విలువ మరియు **6** నెలల కాల పరిమితి ఉన్న బి.టి. పనులకు ప్రైస్ ఎడ్జస్ట్‌మెంట్‌కు అనుమతి ఇచ్చినారు. హాట్‌మిక్స్ కాంట్రాక్టు అసోసియేషన్ వారు టెండర్లలో ప్రైస్ ఎడ్జస్ట్‌మెంట్ క్లాజు పెట్టినచో టెండర్లు వేస్తామని తెలిపినారు. ప్రైస్ ఎడ్జస్ట్‌మెంట్ క్లాజును టెండర్లు నందు పెట్టుటకు కాంట్రాక్టు విలువ రూ.**50.00** లక్షలకు పైగా ఉండునట్లుగా అంచనాలను ప్యాకేజీలుగా తయారు చేయడమైనది. ఈ ప్యాకేజీలను టెండర్లు పిలుచుటకు పరిపాలనా ఆమోదము కావలెను. అందుపై ఈ ప్యాకేజీలకు పరిపాలనా ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. **(ఆర్.సి.11318/2004).**

**13/77–** విజయవాడ నగపాలక సంస్థ రజతోత్సవాలు సందర్భముగా మంచినీటి కుళాయిల కనెక్షన్ (HSCs) తగ్గింపు ధరకు మంజూరు చేయుట గురించి.

విజయవాడ నగరపాలక సంస్థ రజతోత్సవాలు సందర్భముగా నగర పరిధిలోని రూ.**300/-**లోపు ఇంటి పన్ను చెల్లించుచున్న నివాస గృహములకు మంచినీటి కుళాయి కనెక్షన్లు ఈ క్రింది తెలిపిన విధముగా తగ్గింపు ధర ది.**12-06-2006** నుండి ది.**11-07-2006** వరకు మంజూరు చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది.

మంచినీటి కుళాయి కొరకు చెల్లించవలసిన డొనేషన్ వివరములు :

| క్రమ సంఖ్య | వివరము | ప్రస్తుతము వున్న డొనేషన్ రేటు | సవరించిన డొనేషన్ రేటు |
|---|---|---|---|
| **1** | ఇంటి కుళాయి | రూ.**2,525/-** (డొనేషన్, రోడ్డు పునరుద్ధరణ ఛార్జీలు మరియు దరఖాస్తుతో కలిపి) | రూ.**1,225/-** (డొనేషన్, రోడ్డు పునరుద్ధరణ ఛార్జీలు మరియు దరఖాస్తుతో కలిపి) |

అన్ని నివాస కనెక్షన్లుకు (అపార్టుమెంట్లు, ఇండస్ట్రియల్ మరియు కమర్షియల్ కనెక్షన్లు మినహా) డొనేషన్ మొత్తములో **25** శాతము తగ్గించి, మిగిలిన మొత్తమును ఏక మొత్తములో చెల్లించుటకు మరియు ఈ తగ్గింపు ధర ది.**12-06-2006** నుండి ది.**18-06-2006** వరకు మాత్రమే వర్తింప చేయుటకు కౌన్సిల్ వారి అనుమతి కోరడమైనది. ఈ సవరించిన ఈ తగ్గింపు ధర అపార్టుమెంట్లు, ఇండస్ట్రియల్ మరియు కమర్షియల్ కనెక్షన్లకు వర్తించదు. కుళాయి కనెక్షన్‌కు కావలసిన పైపు మెటీరియల్స్ ఇంటి యజమాని మాత్రమే భరించవలెను. ఈ విషయములు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది. **(ఆర్.సి.-సి.ఇ./14116/97).**

**14/78-** ది.**26-04-2006,** తేదీ గల ఆర్.సి.**5**-బి**1/4** లేఖ ద్వారా కృష్ణా జిల్లా విద్యా శాఖాధికారి ముక్త్యాల ఎం.పి. ఎలిమెంటరీ స్కూలులో ఎస్.జి.టి.గా పనిచేస్తున్న శ్రీమతి బాణావత్ పద్మ గారు తమ భర్త విజయవాడలో ఎ.పి. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్‌లో పనిచేస్తున్నారనియు, సదరు అర్జీను స్పౌస్ కేస్ క్రింద పరిగణిస్తూ కౌన్సిల్ తీర్మానముతో పంపవలసినదిగా కోరియున్నారు.

మన కార్పొరేషన్ స్కూలులలో టీచరుల కొరత వున్నందున సదరు ప్రతిపాదనను ఆమోదించవచ్చును. యీ విధముగా కృష్ణా జిల్లా విద్యాశాఖాధి గారికి సిఫార్సు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు వారి సూచనను ఆమోదించవలసినదిగా కోరడమైనది. (ఆర్.సి.కె**3-35968/03**).

**15/79-** కృష్ణా జిల్లా మండవల్లి మండలం పుల్ల చెరువులో వున్న జిల్లా పరిషత్ హైస్కూలులో స్కూలు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీమతి సి.హెచ్.పవన కుమారి గారు విజయవాడలో వైద్యం కొరకు తమను విజయవాడ నగరపాలక సంస్థ స్కూలునకు బదిలీ చేయవలసినదిగా కోరియున్నారు.

కృష్ణా జిల్లా పమిడిముక్కల మండల పరిషత్ ఎలిమెంటరీ స్కూలులో ఎస్.జి.టి.గా పనిచేస్తున్న శ్రీమతి ఎస్.పద్మావతి గారు తమ భర్త మన కార్పొరేషన్ స్కూలులో ఎస్.జి.టి.గా పనిచేస్తున్నారనియు తమను స్పౌస్ కేసు క్రింద మన కార్పొరేషన్ స్కూలునకు బదిలీ చేయవలసిందిగా కోరియున్నారు.

మన కార్పొరేషన్ స్కూలులలో టీచరుల కొరత వున్నందున వారి అర్జీలను పరిశీలించవచ్చును. కావున సదరు దరఖాస్తులను ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు వారి సూచనను ఆమోదించవలసినదిగా కోరడమైనది. (ఆర్.సి.కె**3-35968/03**).

**16/80-** జిల్లా పరిషత్/మండల పరిషత్ స్కూలులలో పనిచేస్తున్న కొందరు టీచర్లు విజయవాడలో వైద్యము కొరకు కాని స్పౌస్ కేస్ క్రింద కారణములను పేర్కొనుచూ మన కార్పొరేషన్ స్కూలులకు బదిలీలను కోరుచున్నారు. వారి వివరములు క్రింద ఇవ్వడమైనది :

| వరుస నెం. | టీచరు గారి వివరములు | కారణములు |
|---|---|---|
| **1.** | శ్రీమతి ఎ.నాగమణి, ఎస్.జి.టి., ఎం.పి.పి. స్కూల్, కొత్తూరు, విజయవాడ రూరల్ మండల్. | విజయవాడలో వైద్యం కొరకు దరఖాస్తు చేసినారు. |
| **2.** | శ్రీ పి.ప్రసాద్, స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీషు), గుడివాడ మున్సిపాలిటీ. | విజయవాడలో వైద్యం కొరకు దరఖాస్తు చేసినారు. |
| **3.** | శ్రీమతి పి.మరియ కుమారి, ఎస్.జి.టి., పున్నవల్లి, చందర్లపాడు కృష్ణా. | విజయవాడలో వైద్యం కొరకు దరఖాస్తు చేసినారు. |
| **4.** | శ్రీమతి కె.అరుణ, గ్రేడ్-II హిందీ పండిట్, జిల్లా పరిషత్ హైస్కూలు, రాయిపురం, గూడూరు మండల్, కృష్ణా. | భర్త విజయవాడ నగరపాలక సంస్థలో టీచరుగా పనిచేస్తున్నారు. |

మన కార్పొరేషన్‌లో టీచరుల కొరత వున్నందునను వీరి దరఖాస్తులను సానుకూలముగా పరిశీలించవచ్చును. వారి దరఖాస్తులను ప్రభుత్వము వారికి సిఫార్సు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు వారి సూచనను ఆమోదించవలసినదిగా కోరడమైనది. (ఆర్.సి.కె**3-35968/03**).

**17/81- 1.** ది.**13-04-2006** తేది గల మెమో నెం.**6612**/కె**2/2005** లేఖ ద్వారా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ వారు నడికూడి దాచేపల్లి మండల్, గుంటూరు జిల్లాలో మండల్ పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూలులో ఎస్.జి.టి. టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి ఎం.అరుణ కుమారి గారు తమ భర్త విజయవాడలో ప్రభుత్వ బ్యాంకులో పనిచేస్తున్నారనియు స్పౌస్ కేస్ క్రింద విజయవాడ నగరపాలక సంస్థకు తమను బదిలీ చేయవలసిందిగా కోరిన దరఖాస్తుపై,

2. ది.15-04-06 తేదీన గల మెమో నెం.6887/కె2/2006 లేఖ ద్వారా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ వారు గుంటూరు జిల్లా మంగళగిరి మున్సిపల్ స్కూలులో ఎస్.జి.టి.గా పనిచేస్తున్న శ్రీమతి పి.మాధవి గారు తమ భర్త వైద్యం కొరకు తమను విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ చేయవలసిందిగా కోరిన దరఖాస్తుపై,

మన కార్పొరేషన్ వారి ఆమోదమును కోరియున్నారు. మన కార్పొరేషన్ స్కూలులో టీచరుల కొరత వున్నందున వారి దరఖాస్తులను సానుకూలముగా పరిశీలించవచ్చును.

వారి దరఖాస్తులను ప్రభుత్వము వారికి సిఫార్సు చేయవలసిందిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు వారి సూచనను ఆమోదించవలసినదిగా కోరడమైనది. (ఆర్.సి.కె3-26603/06).

18/82- బాలికలకు విద్య, ఆరోగ్యము కల్పించుటయే గాక సమాజంలో వారి స్థాయిని బాలురతో సమానముగా తీసుకొని వచ్చుటకు మరియు బాలికల యెడల సమాజంలో గల వివక్షతను తొలగించుటకు, దారిద్ర్య రేఖకు దిగువన గల ఆడ పిల్లల తల్లులకు రూ.500/-లను ప్రభుత్వము వారు మంజూరు చేసినారు. ఒక కుటుంబము లోని ఇద్దరు ఆడ పిల్లల వరకు మొత్తము పిల్లలతో సంబంధము లేకుండా మంజూరు చేయబడును.

నగరపాలక సంస్థ, విజయవాడ కార్యాలయమునకు అందిన దరఖాస్తులను పరిశీలించి నిబంధనల ప్రకారము అర్హులైన వారికి ఈ పథకము క్రింద ఒక్కొక్క తల్లికి రూ.500/-ల చొప్పున మంజూరు చేయుట జరుగుచున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరములో దిగువ పేర్కొనబడిన 20 మంది బాలికల తల్లులను అర్హులుగా గుర్తించడమైనది.

1. వెలుగు శ్రీ దుర్గ భవానీ, భర్త : వి.శ్రీనివాస రావు, డో.నెం.77-1/1-18, ప్రకాష్ నగర్.
2. యాటా వెంకట లక్ష్మి, భర్త : ఆంజనేయులు, డో.నెం.77-1/1-18/1, ప్రకాష్ నగర్.
3. పిడతల సునీత, భర్త : పి.రమేష్, డో.నెం.41-28/1-43, రాణిగారి తోట.
4. యలమంచిలి శ్రీదేవి, భర్త : వై.వెంకటేశ్వర రావు, డో.నెం.61-11-3, కృష్ణలంక.
5. కాయ నాగమల్లేశ్వరి, భర్త : కె.దుర్గా ప్రసాద్, డో.నెం.41-18-44/3, కృష్ణలంక.
6. బెల్లం కవిత, భర్త : బి.పూర్ణచంద్ర రావు, డో.నెం.61-12-3, కృష్ణలంక.
7. చల్లా మాధవి, భర్త : సి.హెచ్. గణేష్ కుమార్, డో.నెం.41-1/2-29, కృష్ణలంక.
8. లంకా గీతా భవాని, భర్త :యల్.రాంబాబు, డో.నెం.34-2-75, గాంధీ బొమ్మల రోడ్డు.
9. వెలిదండ్ల రాజరాజేశ్వరి, భర్త : వి.సూర్య ప్రసాద్, డో.నెం.32-25-73, మొగల్‌రాజపురం.
10. నడకుదురు కరుణ, భర్త : యన్.మురళి (లేటు), డో.నెం.61-18-9, రామలింగేశ్వర నగర్.
11. చల్లా దుర్గ, భర్త : సి.హెచ్. ఆదినారాయణ, డో.నెం.6-13/1-27, గొల్లపాలెంగట్టు.
12. వంకల దుర్గ, భర్త : వి.వెంకన్న, డో.నెం.21-10/8-114, ముత్యాలంపాడు.
13. కంచర్ల రోజా పుష్ప, భర్త : కె.శేఖర్ బాబు, డో.నెం.21-8-141/2, ముత్యాలంపాడు.
14. పినపోతు భారతి, భర్త : పి.శ్రీనివాస రావు, డో.నెం.21-10/2-105, విజయ దుర్గా నగర్.
15. నక్కా రమణ, భర్త : యన్.ఏడుకొండలు, డో.నెం.21-10/1-61, ముత్యాలంపాడు.
16. కీతరాజు కామేశ్వరి, భర్త : కె.ఉపేంద్ర రాజు, డో.నెం.41-29/5-47/2, రాణిగారితోట.
17. మద్దసాని ఏగమ్మ, భర్త : యం.గురవయ్య, డో.నెం.41-229/1-29, రాణిగారితోట.
18. శీలం లక్ష్మీ తిరుపతమ్మ, భర్త : యస్.వెంకటేశ్వర రెడ్డి, డో.నెం.41-30-77, రాణిగారితోట.
19. కాలువ దుర్గ, భర్త : కె.కోటేశ్వర రావు, డో.నెం.41-30/4-15, చలసాని నగర్.
20. ఆకెళ్ళ సీత, భర్త : శివరామ ప్రసాద్, డో.నెం.41-8-20, కృష్ణలంక.

కావున, సదరు 20 మంది ఆడ పిల్లల తల్లులకు ఒక్కొక్కరికి రూ.500/-ల చొప్పున మొత్తము రూ.10,000/- (20 x 500) లను బాలికా సమృద్ధి యోజనా పథకము క్రింద మంజూరు చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు వారి ప్రతిపాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది. (ఆర్.సి.యు2-10133/2004).

19/83- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.(పి) నెం.112, ది.05-05-2006లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు, కరువు భత్యము 7.536% నుండి 11.304% వరకు పెంచుతూ, ది.01-07-2005 నుండి 30-04-2006 వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు ది.01-05-2006 నుండి జీతముతోపాటు చెల్లించుటకు సంబంధించిన జి.ఓను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది. (ఆర్.సి.సి1-11643/2005).

20/84- ప్రభుత్వము జారీ చేసిన జి.ఓ.(పి) నెం.139, ది.05-06-2006లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు, కరువు భత్యము 11.304% నుండి 14.130% వరకు పెంచుతూ, ది.01-01-2006 నుండి 31-05-2006 వరకు ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయుటకు మరియు ది.01-06-2006 నుండి జీతముతోపాటు చెల్లించుటకు సంబంధించిన జి.ఓను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది.. (ఆర్.సి.సి1-11643/2005).

21/85- పేరివిజన్ కమీషన్ సిఫార్సుల ననుసరించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన రివైజ్డు పే స్కేల్సుకు అనుబంధముగా ఈ దిగువ తెల్పిన ప్రభుత్వ ఉత్తర్వులను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ ముందు ఉంచడమైనది.

1. జి.ఓ. యం.యస్. నెం.72 ఫైనాన్స్ (పి.సి.-II) డిపార్టుమెంట్,
   తేది: 1-4-2006 - ఆటోమేటిక్ అడ్వాన్సుమెంట్ స్కీము.
2. జి.ఓ. యం.యస్.నెం.1 ఫైనాన్స్ (ఎఫ్.ఆర్.II) డిపార్టుమెంట్,
   తేది: 3-1-2006 - ఆటోమేటిక్ అడ్వాన్సుమెంట్ స్కీము.
3. జి.ఓ.యం.యస్.నెం.3 ఫైనాన్స్ (ఎఫ్.ఆర్. II) డిపార్టుమెంట్,
   తేది: 4-1-2006 - ఎమెండ్‌మెంటు టు ఎఫ్.ఆర్.54 మరియు 54బి.
4. జి.ఓ.యం.యస్.నెం.2 ఫైనాన్స్ (ఎఫ్.ఆర్. II) డిపార్టుమెంట్,
   తేది: 4-1-2006 - ఎమెండ్‌మెంటు టు ఎఫ్.ఆర్.53 మరియు 54 ఎ.
5. జి.ఓ.యం.యస్.నెం.399 ఫైనాన్స్ (ఎఫ్.ఆర్.) డిపార్టుమెంట్,
   తేది: 18-11-2005 - ఎమెండ్‌మెంటు టు ఎఫ్.ఆర్.22 బి.
6. జి.ఓ.(పి)నెం.506 ఫైనాన్స్ (పి.సి-I) డిపార్టుమెంట్,
   తేది: 19-12-2005 - ఎమెండ్‌మెంటు టు ఎ.పి. రివైజ్డ్ పేస్కేల్ ఆఫ్ పే రూల్స్, 2005.
   (ఆర్.సి.సి1-47020/2005).

22/86- విజయవాడ నగరపాలక సంస్థ వారి తీర్మానము నెం.75, ది.27-10-2005 నందు పే రివిజన్ కమీషన్ సిఫార్సుల ననుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన రివైజ్డ్ పేస్కేల్సు డి.ఎ., సి.సి.ఎ.కు సంబంధించిన ఉత్తర్వులు రికార్డు చేయుచూ అమలుపర్చుటకు తీర్మానించినారు.

తదుపరి పే రివిజన్ కమీషన్ సిఫార్సుల ననుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన రివైజ్డ్ పేస్కేల్సుకు అనుబంధముగా ఈ దిగువ తెల్పిన ప్రభుత్వ ఉత్తర్వులను కౌన్సిల్ నందు రికార్డు చేయుటకు ఉంచటమైనది.

1. జి.ఓ.(పి) నెం.142, ఫైనాన్స్ (పి.సి.-1) డిపార్టుమెంట్, తేది: 06-06-2006.

   ఎ) మాస్టర్ స్కేలు మార్పు చేయుట గురించి.
   బి) డ్రైవర్స్ స్కేలు మార్పు గురించి.
   సి) అటెండర్ హోదాను ఆఫీసు సబార్డినేట్‌గా మార్పు చేయుటను గురించి.
   డి) ఇంటి అద్దె పెంపుదల గురించి.
   ఇ) స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్స్ గురించి.
   ఎఫ్) హ్యాండీకాప్‌డ్ అలవెన్స్ పెంపుదలను గురించి.

   (ఆర్.సి.సి1-47020/05).

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

23/87- నగరములోని 'ఇ-సేవా' కేంద్రాల నిర్వహణ వలన ప్రజలకు ప్రజాధనం నష్టం కలుగుచున్నది. కావున 'ఇ-సేవా' కేంద్రాల వలన కార్పొరేషన్‌కు ఆర్థిక భారం పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించడమైనది. (కార్పొరేషన్ వారి తీర్మానము నెం.52, తేది: 29-05-2006 నందు వాయిదా వేయడమైనది)

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

24/88- వివిధ రకాల పథకాలు, స్కీములపేరిట మరియు జి.ఓ.ల పేరిట నగర ప్రజలపై భారాలు వేసే ప్రక్రియల్ని ఉపసంహరించుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది. (కార్పొరేషన్ వారి తీర్మానము నెం.53, తేది: 29-05-2006 నందు వాయిదా వేయడమైనది)

25/89- స్వీపింగ్ మెషిన్‌ల వంటి మెషినైజేషన్ పేరుతో ఉద్యోగుల్ని నిరుద్యోగులుగా మార్చే ఆలోచనల్ని ఉపసంహరించుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది. (కార్పొరేషన్ వారి తీర్మానము నెం.54, తేది: 29-05-2006 నందు వాయిదా వేయడమైనది)

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

26/90- విజయవాడ నగరపాలక సంస్థ రజతోత్సవాలు ఘనంగా జరుగుతున్న సందర్భముగా ఉద్యోగులకు, కార్మికులకు రజతోత్సవ కానుకగా 1 నెల జీతము బోనస్‌గా ఇప్పించవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

27/91- నగరపాలక సంస్థచేత ఇవ్వబడుచున్న, వృద్ధుల వితంతువుల, వికలాంగుల పింఛన్‌లు ఇచ్చు సమాచారము పత్రికలలో తెలియజేయుట జరుగుచున్నది. పింఛన్‌లు పొందు వారు దిగువ తరగతి ప్రజలు (బీదవారు) కావడం వలన మరియు వారిలో చాలా మంది నిరక్షరాస్యులు అవడం వలన వారు పేపరు కొనే శక్తి మరియు చదివే వారు చాలా తక్కువ కనుక పింఛన్‌లు ఇచ్చు సమాచారమును పోస్టు కార్డు ద్వారా తెలియజేసేటట్లు ప్రతిపాదనను చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

28/92- విజయవాడ నగరపాలక సంస్థ రజతోత్సవాలు ఘనంగా జరుపుచున్న సందర్భముగా నగరపాలక సంస్థ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు ఒక నెల వేతనం బోనస్‌గా (ఇన్సెంటివ్) మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్, లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటీ ఛైర్మన్ మరియు మెంబర్లు గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన :-

29/93- నగరములో వీధి దీపములు అనగా యస్.వి.ల్యాంపులు చాలా అవసరం వున్నందున ప్రతి వార్డులోనూ 10-యస్.వి. ల్యాంపులు ఏర్పాటు చేయుటకు కౌన్సిల్ ఆమోదము కొరకు ప్రతిపాదించటమైనది.
పై విషయమును లైటింగ్ కమిటీ సభ్యులందరు ఏకగ్రీవముగా ప్రతిపాదించినారు.

శ్రీ డి.వి.రమణబాబు, 31వ వార్డు మరియు శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన :-

30/94- ది.17-05-2006వ తేదీన పత్రికలో ప్రకటించిన 15-05-06 తేది గల నెం.ఇ6-54089/ ఓ అండ్ యం./హెచ్.డబ్ల్యు.డబ్ల్యు./2005 గల టెండరు నోటీసు అనగా విద్యాధరపురంలోని కె.యల్.రావు నగర్ హెడ్ వాటర్ వర్క్సు 3 సంవత్సరాలపాటు ఆపరేషన్ మరియు మెయింటనెన్స్‌కు కమీషనర్ గారు ప్రయివేట్ కంపెనీలు, సంస్థల నుండి పిలిచిన టెండరును రద్దుచేస్తూ తీర్మానము చేయుటకు,
మంచినీటి సరఫరా విభాగానికి చెందిన ఏ విధమైన పనికి ఇక ముందు ప్రైయివేటీకరణకు టెండర్లు పిలువరాదని నిర్ణయిస్తూ, ఆ శాఖ కార్పొరేషన్ డిపార్టుమెంట్ మాత్రమే మెయింటైన్‌చేస్తూ, నిర్వహించాలని తీర్మానించుటకు ప్రతిపాదన.

శ్రీ గోగుల రమణా రావు, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

31/95- కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ బకాయిలు, రూ.3,70,45,915/-లు, అలాగే కాళేశ్వర రావు మార్కెట్టు షాపులు ఖాళీగా వున్న 165 షాపులు అద్దెకు ఇచ్చిన, వచ్చు ఆదాయం సం.మునకు 25 లక్షలు. ఇంకా చాలా స్వల్ప కారణముల వలన షాపింగ్ కాంప్లెక్స్‌లు చాలా ఖాళీగా వున్నవి. కార్పొరేషన్‌కు రావలసిన ఆదాయం స్వల్ప కాణముల వలన నష్టపోవుచున్నది. వీటన్నిటి మీద ఒక కమిటీ వేసి వెంటనే చర్యలు తీసుకొనవలయునని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహదేవు అప్పాజీ రావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

32/96- మన విజయవాడ నగరము ఇంకనూ బ్లేజ్‌వాడగా కాకుండా రాబోయే తరాలకు కొంతలో కొంత చల్లని వాతావరణము ఏర్పడవలెనంటే మనము ఈ రోజులో మొక్కలునాటి చెట్లు పెంచకపోతే రాను రాను నగర ప్రజానీకము ఇంకా ఇబ్బందిపడే అవకాశము కలదు. చెట్లు పెంచుట వలన ప్రజల ఆరోగ్యము మెరుగుపడటమే కాకుండా నగరము కూడా సుందరముగా, చక్కగా ఉండుటకు అవకాశం మనము రాబోయే తరాలకు ఏర్పాటు చేయవలసిన అవసరం వున్నది.

కావున మనము ఈ వర్షా కాలములో ముఖ్యంగా కొండల మీద మరియు మన నగర అన్ని ప్రాంతములలో విరివిగా మొక్కలు నాటి అవి చెట్లుగా పెరుగుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగాను మరియు ముఖ్యముగా ఈ గ్రీనరీ కార్యక్రమములో మన నగరంలో ఉన్న అన్ని హైస్కూల్ మరియు కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులను ఈ కార్యక్రమములో తప్పనిసరిగా భాగముస్వాములనుచేసి ఈ కార్యక్రమమును ఈ వర్షా కాలములోనే నిర్వహించుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

33/97- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు గృహ వసతి కల్పించుటకు యింటి స్థలము ప్లాట్లుగా కేటాయిస్తూ అర్హులైన వారందరి నుండి అలాట్‌మెంట్ చార్జీ నగరపాలక సంస్థకు జమ చేయబడినది. ఇప్పటికి 2 సంవత్సరాల సమయం పూర్తైనా ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయబడలేదు. కావున ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులకు కేటాయించిన ప్లాట్లు, వారికి రిజిస్ట్రేషన్ వెంటనే చేయుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

34/98- నగరపాలక సంస్థ ఆద్వర్యంలో నిర్వహించబడుచున్న 'రీడింగ్ రూమ్'ల నిర్వహణ సక్రమంగా జరిగేట్లున్నూ, ఆయా రీడింగ్ రూమ్‌లకు అన్ని దిన పత్రికలు పంపిణీ చేసేట్లున్నూ తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

35/99- ప్రజాపథంలోనూ, అంతకు ముందు కోరినట్లుగా కృష్ణలంక రణదీవెనగర్ నివాసులకు రూ.1200/-లకు మంచినీటి కనెక్షన్‌లు తీసుకొనేందుకుగాను 'వాటర్ మెయిన్ లైన్' ను ఏర్పాటు చేసేందుకు (రజతోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని) తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి, 45వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

36/100-మన నగరపాలక సంస్థకు చెందిన కమర్షియల్ కాంప్లెక్స్‌లలో షెడ్యూలు కులముల వారికి 15 శాతం షాపులు తక్కువ అద్దెకు కేటాయించుచున్నారు. అటులనే బి.సి.ల‌లోని కుల వృత్తులపై ఆధారపడి జీవించు వారికి కూడా తక్కువ అద్దెకు షాపులు కేటాయించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

37/101-విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని జర్నలిస్టులకు, పత్రికా ఫొటోగ్రాఫర్లకు కార్పొరేషన్‌కు సంబంధించిన ఖాళీ స్థలములలో ఇళ్ళు నిర్మించుకొనుటకు స్థలములను కేటాయించవలసినదిగా కౌన్సిల్ వార్ని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**38/102**–స్వాతంత్ర్య సమర యోధులు మాజీమంత్రి వర్యులు, గీత కార్మికుల సంక్షేమం కోసం మరియు వెనుకబడిన తరగతుల అభివృద్ధి కొరకు కృషి చేసిన నాయకులు, కీర్తిశేషులు డా॥ సర్దార్ గౌతు లచ్చన్న గారి సేవలకు గుర్తింపుగా మన విజయవాడ నగరంలో ఏదైనా ఒక ముఖ్య కూడలిలో వారి విగ్రహమును ప్రతిష్ఠించుటకు అనుమతిని మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**39/103**–వ్యాయామాలలో అన్నిటికన్నా బెస్ట్ ఎక్సర్‌సైజ్ స్విమ్మింగ్, ఎక్కువ బరువు ఉన్నవారు వాకింగ్ గాని సైకిలింగ్ గాని చెయ్యాలంటే మోకాళ్ళ మీద బరువు పడుతుంది, కాని స్విమ్మింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేవు. అన్ని వయస్సుల వారికి బెస్ట్ ఎక్సర్‌సైజ్ స్విమ్మింగ్ ముఖ్యంగా కార్డియాలజీ, షుగర్ వంటి వ్యాధులు రాకుండా ఈ స్విమ్మింగ్ ఎక్సర్‌సైజ్ సహాయపడుతుంది. ఈత నేర్చుకోవడం వలన పలు ప్రమాదాల నుండి కూడా బయటపడవచ్చు. (ఇటీవల జరిగిన రవీంద్ర భారతి స్కూల్ విద్యార్థుల సంఘటన విధితమే).

లక్షలాది మందితో విస్తరించియున్న విజయవాడ నగర జనాభాకు **3** స్విమ్మింగ్ పూల్స్ మాత్రమే కలవు. కొత్తగా **25** మీటర్ల స్విమ్మింగ్ పూల్ నిర్మిస్తే **25** లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వ గ్రాంటు కలదు. స్విమ్మింగ్ పూల్స్ వలన ఆదాయం కూడ వస్తుంది, నగర ప్రజలకు ఆరోగ్యం కలుగుతుంది. కనుక నగరంలోని ముఖ్యమైన ప్రదేశాలలో కొత్తగా మరికొన్ని స్విమ్మింగ్ పూల్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**40/104**– **45**వ డివిజన్ మధురానగర్‌లో రైల్వే స్టేషన్ ప్రక్కన గేటు దగ్గర దేవాలయాలు మరియు స్కూల్స్ ముందు, కూరగాయల మార్కెట్ ప్రక్కన నిబంధనలకు విరుద్ధంగా 'మధురా వైన్స్' అనే బ్రాంది షాపు కలదు. ప్రతి రోజు మద్యపాన ప్రియులు ఆ షాపులో బాటిల్స్ కొని ప్రక్కనే అరుగుల మీద, తినుబండారాలు అమ్మే బల్లల దగ్గర, ప్రక్కనే గల రైల్వే గోడ దగ్గర బడ్డీకొట్ల దగ్గర బహిరంగంగా మద్యం సేవిస్తున్నారు. దీని వలన దేవాలయాలకు వచ్చు భక్తులకు, మహిళలకు, విద్యార్థినీలకు మరియు రైల్వే ప్రయాణీకులకు ఇబ్బందికరంగా ఉంది. కావున ఆ బ్రాంది షాపును ఆ ప్రాంతం నుండి తొలగించవలసినదిగాను ఆ షాపుకు (NOC) No Objection Certificate ను రద్దు చెయ్యవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**41/105**– నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కబేళాలను వెంటనే మూసి వేయాలని, ఈ తరహా కబేళాల వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటున్న నేపథ్యంలో వాటిపై కఠిన వైఖరిని అవలంభించాలని ప్రతిపాదించుచున్నాను.

**42/106**– **45**వ డివిజన్ మధురానగర్‌లో భూగర్భ మురుగునీటి పథకాన్ని తక్షణం అమలు చెయ్యవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**43/107**– అతి వేగముగా అభివృద్ధి చెందుతున్న **45**వ డివిజన్ మధురానగర్ నేతాజీ రోడ్‌లోని రోడ్డు నెం.**1, 2, 3, 4, 5, 6** రోడ్‌లను రబ్బిష్ రోడ్డులుగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**44/108**– **45**వ డివిజన్ మధురానగర్ నేతాజీ రోడ్‌లోని **6**వ లైన్ (డోర్ నెం.**21-12-90** ఎఫ్/**2**) సైడ్ డ్రైయిన్స్ లేకపోవడం వలన ఇండ్లలో వాడిన మురుగునీరు రోడ్ మీద ప్రవహించి ప్రజలు నడవడానికి వీలు లేకుండా ఉంది. కావున సైడ్ డ్రైయిన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**45/109**– **45**వ డివిజన్ మధురానగర్ నేతాజీ రోడ్‌లో గతంలో సైడ్ డ్రైయిన్ నిర్మించియున్నారు. డోర్ నెం.**21-13-21**నుండి డోర్ నెం.**21-13-29** (సుభాష్ చంద్ర విద్యాలయం వరకు) ఇళ్ళ మధ్యలో సైడ్ డ్రైయిన్ నిర్మించలేదు. ఈ రెండు డోర్ నెంబర్ల గల ఇళ్ళకు అటు ఇటు సైడ్ డ్రైయిన్‌లు నిర్మించి మధ్యలో వదిలి వెయ్యడం వలన ఇళ్ళల్లో వాడు మురుగునీరు ప్రవహించుటకు వీలుగా లేదు. కావున, మధ్య భాగంలో వదిలివేయబడిన బిట్‌లో సైడ్ డ్రైయిన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**46/110-** 45వ డివిజన్ మధురానగర్ నేతాజీ రోడ్‌లోని డోర్ నెం.**21-13-29** నుండి డోర్ నెం.**21-13-21** ఇళ్ళ ముందు ఉన్న కల్వర్ట్‌లు రోడ్ కన్నా బాగా ఎత్తుగా ఉండుట వలన వాహనచోదకులు పడిపోయి పలు యాక్సిడెంట్‌లు జరుగుచున్నవి. ఆ వీధిలో కార్లు తిరగడానికి వీలు లేకుండా ఉంది. కావున ఆ రెండు కల్వర్టులకు రెండు ప్రక్కల ఎత్తు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**47/111-** 45వ డివిజన్ మధురానగర్‌లోని తారు రోడ్లు పది సం.ముల క్రితం వేసినవి కావడం వలన రోడ్లన్నీ గుంటలు పడి పాడైపోయినవి. నడవడానికి వీలులేకుండా ఉంది. రానున్న వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని యుద్ధ ప్రాతిపదికన తారు రోడ్లకు ప్యాచ్ వర్క్‌లు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**48/112-** 45వ డివిజన్ మధురానగర్ నేతాజీ రోడ్‌లోని చివర (పట్టాల దగ్గర) డోర్ నెం.**21-12-75**లో గల కమ్యూనిటీ హాలు నందు త్వరలో కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభించవలసియున్నది. వర్షం వస్తే కమ్యూనిటీ హాలులోకి నీరు వస్తుంది. కావున కమ్యూనిటీ హాలును మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**49/113-** 45వ డివిజన్ మధురానగర్‌లోని పెదపూడి వారి వీధిని రబ్బిష్ రోడ్‌గా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**50/114-** 45వ డివిజన్ మధురానగర్ పసుపుతోట 1వ లైనును రబ్బిష్ రోడ్‌గా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**51/115-** 45వ డివిజన్ మధురానగర్ నేతాజీ రోడ్‌లోని బి.వి.సుబ్బారావు రోడ్‌ను రబ్బిష్ రోడ్‌గా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**52/116-** 45వ డివిజన్ మధురానగర్‌లోని బావిరోడ్ మొదటిలో కళ్యాణ మండపం రోడ్‌ను రబ్బిష్ రోడ్‌గా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, **55**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**53/117-** పెట్రోలు, డీసిల్ ఛార్జీల పెంపుదల ప్రజలకు, నగరపాలక సంస్థకు భారమైనందున ఛార్జీల పెంపుదలను పూర్తిగా ఉపసంహరించవలసినదిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**54/118-** జనన, మరణ ధృవీకరణ పత్రాలను పేదలకు ఐదు రూపాయల ఫీజును మాత్రమే వసూలుచేసి ఇవ్వవలసిందిగా ప్రతిపాదించడమైనది.

**55/119-** ఆస్థి పన్ను (ఇంటి పన్ను) పేరు మార్పిడి చేయుటకు **5** లక్షల రూపాయల లోపు ఆస్థిపై వంద రూపాయలు మాత్రమే వసూలు చేయుటకు ప్రతిపాదించడమైనది.

**56/120-** జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ (J.N.N.U.R.M) పథకంలో భాగంగా నగరములోని ఇళ్ళులేని పేదలందరికీ సంవత్సరానికి పది వేల ఇళ్ళ చొప్పున పక్కా గృహ నిర్మాణం చేయుటకు తగు D.P.R. లు తయారు చేయుటకు, **2006-2007** సంవత్సరం నుండి ఇళ్ళ నిర్మాణం చేపట్టుటకు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించుటకు మరియు ఇందుకు అవసరమైన స్థల సేకరణ నగరపాలక సంస్థ నిధుల నుండి చేయుటకు ప్రతిపాదించడమైనది.

**57/121-** వార్డు కమిటీలు చేసిన తీర్మానాలను అమలు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసిందిగాను, **2006-07** బడ్జెట్‌లో వార్డు కమిటీలకు కేటాయించిన నిధుల నుండి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు పూనుకోవాలని, వార్డు కమిటీ సమావేశాలకు సంబంధిత అధికారులు హాజరయ్యే విధముగాను చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ సంపర రామ మోహన రావు, కో-ఆప్టెడ్ మెంబర్ గారి ప్రతిపాదన :-

**58/122**- విజయవాడ నగరం నడి బొడ్డున ఉన్న కాళేశ్వర రావు మార్కెట్ పైఅంతస్తు ఈనాటికి షాపులు గాని ఆఫీసులకుగాని అద్దెకు ఇవ్వలేకపోవటం దురదృష్టకరం, పైఅంతస్తు ఖాళీగా ఉండుట వలన అపరిశుభ్రత వాతావరణం కలిగి వున్నది. కావున అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి షాపులు నిండుటకు గుడ్‌విల్ మరియు అద్దెలు తగ్గించిన యెడల వినియోగదారులు ముందుకు వచ్చి షాపులు తీసుకొనుటకు అవకాశం కలదు. ఇప్పటికే అనేక సంవత్సరములు ఖాళీగా వున్న విషయం గమనంలోకి తీసుకొని, మార్కెట్‌కు మనం చెల్లించుచున్న హడ్కో రుణంను పరిగణలోనికి తీసుకొని ప్రత్యేక శ్రద్ధ వహించి షాపులు ఖాళీలు పూరించి, కార్పొరేషన్‌కు వస్తున్న నష్టాన్ని నివారించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**59/123**- 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు, టైలర్‌పేట, వాటర్ ట్యాంకు ఏరియా, జెండా చెట్టు ఏరియాలో వున్న ప్రమాదకరంగా వున్న రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చెయ్యాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

## ప్రత్యేక సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ ప్రత్యేక సర్వ సభ్య సమావేశము, విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టము-1955 సెక్షన్-88(డి) ననుసరించి, ఎజెండాలో పొందుపరచిన అంశమును చర్చించుటకుగాను ది:26-06-2006 సోమవారము ఉదయము గం.10.30 ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 17-06-2006.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

### ఎ జెం డా

1/64 - కేంద్ర ప్రభుత్వం వారి జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) పథకము ద్వారా ఆర్థిక సహకారము పొందుటకసగాను విజయవాడ సిటి డెవలప్‌మెంట్ ప్లాన్ (CDP) తయారు చేయడమైనది. సదరు ప్రాజెక్టుకు ప్రభుత్వం వారి గైడ్‌లైన్స్ ప్రకారం 50 శాతము నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయము ద్వారా పొందుటకు మరియు 30 శాతము నిధులను కార్పోరేషన్ వారు భరించు విధముగా ప్రాజెక్ట్ రిపోర్టును రూ.7300 కోట్లకు తయారుచేసి ఆమోదము కొరకు ప్రభుత్వం వారికి సమర్పించడమైనది. ప్రభుత్వం వారి ఆర్థిక మరియు ఋణ సహాయం పొందుటకు ఈ విషయములను కౌన్సిలు వారికి సమర్పించి ఈ దిగువ పేర్కొనబడిన అంశములకు కౌన్సిలు వారి ఆమోదము కోరడమైనది.

- JNNURM వారి సూచనల మేరకు తయారుచేయబడిన సిటి డెవలప్‌మెంట్ ప్లాన్ (CDP) ను రూ.7300 కోట్లకు ఆమోదం తెలుపుట.
- JNNURM వారి సూచనల మేరకు తయారు చేయబడిన రిఫార్మ్ యాక్షన్ ప్లానును ఆమోదించుట.
- కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి తగు నిర్ణయం చేయుటకు కమీషనరు గారికి పూర్తి అధికారములు ఇచ్చుట.

కౌన్సిలు వారు రిజల్యూషను నెం.951, తేది.8-3-2006 నందు ఈ క్రింది తెలిపిన విధముగా తీర్మానము చేసియున్నారు.

- JNNURM వారి సూచనల మేరకు తయారుచేయబడిన సిటి డెవలప్‌మెంట్ ప్లాన్ (CDP) ను రూ.7300 కోట్లకు ఆమోదం తెలుపుట.
- JNNURM వారి సూచనల మేరకు తయారు చేయబడిన రిఫార్మ్ యాక్షన్ ప్లానును ఆమోదించుట మరియు కమీషనరు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషను తరుపున మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు.
- కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదం పొందిన తరువాత అమలు చేయుటకు తీర్మానించియున్నారు.

:: 2 ::

కేంద్ర ప్రభుత్వం వారు 2005-2006 సంవత్సరములో మొదటి విడతగా రూ.1150 లక్షలు అనగా 25% కేంద్ర వాటాను విడుదల చేయుచున్నట్లు ది.29-3-2006న లేఖను ది.08-5-2006న ఫ్యాక్సు మెసేజి ద్వారా పంపియున్నారు. ఈ సమాచారము కౌన్సిలు వారి రికార్డు కొరకు కౌన్సిలు వారి ముందుంచబడినది.
(File No.10196/2006)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్–అఫిషియో మెంబర్లకు.

నకలు:–స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, కో–ఆప్టెడ్ మెంబర్లకు,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

<u>శ్రీ డి.వి.రమణబాబు, **31**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :-

మహాత్మా గాంధీ రోడ్ విస్తరణలో ఆ రోడ్‌పై గల కొందరు భవన యజమానులు తమ భవనాలని కూల్చరాదని హైకోర్టు నుండి 'స్టే ' ఉత్తర్వులు తెచ్చుకున్నా, ఆ ఉత్తర్వులని దిక్కరించి, అక్రమంగా కూల్చివేసినందుకుగాను కమీషనర్ గుల్జార్ గార్కి ఒక నెల జైలు శిక్ష విధించటంతోపాటు, దరిమిలా యీ నెల **8**వ తేదీన కూల్చిన భవనాలను నాలుగు వారాల లోపుగా పున: నిర్మాణము చేసి యివ్వవలసినదిగా ఆదేశించిన విషయం విదితమే.

మహాత్మా గాంధీ రోడ్డు విస్తరణ గురించి ప్రథమ రీచ్–పోలీస్ కంట్రోలు రూం నుండి మున్సిపల్ గెస్ట్ హౌస్ వరకు **80** అడుగులు మాత్రమే వెడల్పు చేయాలని కౌన్సిల్ తీర్మానించింది. మిగతా **2, 3** రీచ్‌ల గురించి ఎలాంటి తీర్మానం చేయలేదు. కమీషనర్ గారు తన సొంత నిర్ణయంతో చేసిన అక్రమ, వ్యక్తిగత చర్యలకు నగరపాలక సంస్థ బాధ్యత వహించదు. అందుచే కూల్చిన భవనాల పునర్నిర్మాణానికి కార్పొరేషన్ నిధులు వినియోగించరాదనియు, హైకోర్టులో యీ వ్యవహారానికి సంబంధించిన న్యాయపరమైన తదితర ఖర్చులకు కూడా కార్పొరేషన్ నిధులను వినియోగించరాదని తీర్మానించుటకు ప్రతిపాదన.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

శ్రీమతి కోళ్ల సుధారాణి, 32వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

60/124-32వ డివిజన్‌లోని ఆంజనేయ వాగు సంపంగి తిరుపతయ్య ఇంటి రోడ్డు మరియు అడ్డ రోడ్డు వద్ద మెట్లు, ల్యాండింగ్‌లు మరియు సైడ్ డ్రైయిన్‌లు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

61/125- 32వ డివిజన్ బ్రహ్మంగారి మఠం వద్ద పెంకు గురువులు ఇంటి దగ్గర నుండి బెవర అప్పారావు ఇంటి వరకు సి.సి. రోడ్డు మరియు సి.సి. డ్రైయిన్‌లు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

62/126- 32వ డివిజన్ కొమ్మరి ఎరకయ్య ఇంటి వెనుక భాగము నుండి ఆచంటి సత్యవతి ఇంటి వరకు నడవటానికి మెట్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు అక్కడ ప్రజలు. కావున తక్షణమే మెట్లు, డ్రైన్‌లు ల్యాండింగ్‌లు వేయవలసిందిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

63/127- 32వ డివిజన్‌లో బ్రహ్మంగారి మఠం కనకయ్య అప్పారావు ఎలిమెంటరీ స్కూల్ గేటు వద్ద గల గోడ శిథిలావస్థలో ఉండి పడిపోవుటకు సిద్ధంగా ఉంది. కావున దానిని వెంటనే నిర్మించవలసిందిగా మరియు స్కూల్‌లో గల బాత్ రూమ్ రిపేరు చేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

64/128- 32వ డివిజన్‌లో బ్రహ్మంగారి మఠం కనకయ్య అప్పారావు ఎలిమెంటరీ స్కూల్ దక్షిణ భాగమున స్థలము కలదు. ఈ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం పథకం అమలు అవుతున్నది. వారికి వంట శాల లేక బయట చెట్లు క్రింద వంట చేస్తున్నారు. కావున వారికి దక్షిణ భాగమున గల స్థలంలో వంటశాలను నిర్మించవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

65/129- 32వ డివిజన్‌లోని వలివీధి జెండా చెట్టు నుండి ఈద్గా మహల్ అడ్డ రోడ్డు వరకు డ్రైయిన్ క్రుంగిపోయి నీటి పారుదలకు తీవ్ర ఆటంకంగా వున్నది. కావున సి.సి. డ్రైయిన్‌ను వెంటనే వేయించవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

66/130- 32వ డివిజన్‌లో బెవర రాము ఇంటి నుండి బంగారయ్య కొట్టు సందు వరకు గల అడ్డ రోడ్డులో సి.సి.రోడ్డు మరియు సి.సి.డ్రైయిన్‌లు వేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

67/131- 32వ డివిజన్‌లో బెవర వెంకట రావు ఇంటి నుండి బంగారయ్య కొట్టు సందు మెయిన్ రోడ్డు వరకు సి.సి. డ్రైయిన్‌లు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

68/132- 32వ డివిజన్‌లో నేతాజీ ఇంటి నుండి బంగారయ్య కొట్టు సందు మెయిన్ రోడ్డు వరకు సి.సి.డ్రైయిన్‌లు వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

69/133- 32వ డివిజన్‌లోని వరి కుప్పల ముత్తయ్య ఇంటి నుండి కుంచం పాపులు ఇంటి వరకు గల మెట్లు, డ్రైయిన్‌లు, ల్యాండింగ్‌లు శిథిలావస్థకు చేరుకొని నడవటానికి వీలు లేకుండా వున్నవి. కావున వాటిని వెంటనే రిపేరు చేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

70/134-విద్యాధరపురం హిందూ శ్మశాన వాటిక లోతట్టుగా ఉండుట వలన చిన్నపాటి వర్షంవస్తే వర్షపు నీరు నిల్చిపోతున్నది. ఆ సమయంలో వచ్చే శవాలను పూడ్చిపెట్టడం ఇబ్బందిగా ఉంటుంది. అలాగే ఖననం చేయుటకు ఒక్క షెడ్ మాత్రమే ఉన్నది. కావున ఈ శ్మశాన వాటికలో మెరకచేసి, అదనపు షెడ్స్ నిర్మాణం చేయుటకు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**71/135**–నగరపాలక సంస్థ సర్కిల్–**1** ఆఫీస్‌కి వివిధ పనులపై వచ్చే ప్రజలకు కనీసం కూర్చోటానికి చోటు లేదు. ఉన్నటువంటి వరండా కూడా చిన్నదైనందున నిలబడటానికి కూడా చోటు లేనందున స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున **1, 2** అంతస్థులలో వరండాలను ఎక్స్‌టెన్షన్ చేయుటకు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

**72/136**–**29**వ డివిజన్ రామరాజ్య నగర్ ఉన్నత పాఠశాలకు లేబర్ కాలనీలో నూతన భవనం నిర్మించిన సందర్భముగా ఆ పాఠశాలకు మాజీ కౌన్సిలర్ మరియు మాజీ శాసన సభ్యులు ''కీ॥ శే॥ ఉప్పలపాటి రామచంద్ర రాజు మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల'' గా నామకరణం చేయాలని కోరుతూ తీర్మానించుటకు ప్రతిపాదన.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :–

**73/137**–విజయవాడ నగరపాలక సంస్థ రజతోత్సవాలను ఘనంగా సంవత్సరం పొడవునా నిర్వహించాలని నిర్ణయం జరిగింది. ఏవో కొన్ని రకాల కార్యక్రమాలు నిర్వహించాలనే సాధారణ అభిప్రాయం వున్నా, ఎలాంటి నిర్దిష్టమైన కార్యక్రమాల నిర్ణయం చేయబడలేదు. అస్పష్ట అభిప్రాయాలు చాలవు. అందుకు దిగువ (టైంటేబుల్) సూచనలను కౌన్సిల్ చర్చకు, ఆమోదానికి ప్రతిపాదిస్తున్నాం :

1. జులై **2006** – మొదటి వారంలో అవకాశంవున్న డివిజన్లలో వర్మి కల్చర్ కేంద్రాలను పెంచుటకు గూడా ఏర్పాట్లు, దోమల నివారణ, మలేరియా, అతిసార వ్యాధుల నివారణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టుట, ఇంటింటికీ పండ్ల, నీడ మొక్కల పెంపకం, కార్పొరేషన్ ఖాళీ స్థలాల్లో, విద్యాలయాల్లో నీడ చెట్లు నాటటం, పచ్చదనాన్ని పెంచుటకు కాల్వగట్టులపై రోడ్ల డివైడర్ల, జంక్షన్ల ఐలాండులలో, అన్ని డివిజన్లలో ముమ్మరంగా పై కార్యక్రమం జరిపించాలి.
2. <u>ఆగస్టు – **15** వరకు</u> : భారత స్వాతంత్ర్య వేడుకలలో భాగంగా
   ఎ) భారత స్వాతంత్ర్య సంగ్రామ ధృశ్యా సదనం ప్రారంభించాలి.
   బి) రజతోత్సవ సావనీరు విడుదల చేయాలి.
   సి) నగరపాలక సంస్థ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు, సంగీత, నాట్య, విద్యా విషయక వ్యాస రచన, డ్రాయింగ్, వగైరా పోటీల, క్రీడల పోటీలు నిర్వహించాలి. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ ట్రైనింగ్ టీచర్లు ఒక కమిటీని యిప్పుడే ఏర్పర్చి, వారి అజమాయిషీతో పోటీలు నిర్వహించి, విజేతలకు ఆగస్టు **15**న జరిగే ఉత్సవంలో బహుమతులు యివ్వాలి.

   ఆగస్టు **15**న అన్ని పాఠశాలలలో జండాలు పతాక ఆవిష్కరణతోపాటు, వినోద, విజ్ఞాన, సాంస్కృతిక ప్రదర్శనలుండాలి (అర్ధ గంటలో మాత్రం).
3. <u>సెప్టెంబరు మొదటి వారం</u> : నగరంలో పేద ప్రాంతాలు, మురికివాడలు, కాల్వకట్టలు, వగైరా ప్రదేశాలలో – ఇంటింటినీ సర్వేచేసి, స్వంత టాయిలెట్ లేని ఇండ్లను గుర్తించి, వాటిని నిర్మించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి. వీటి నిర్మాణానికి అవసరమైన వ్యయం పూర్తిగా కార్పొరేషన్ భరించాలి. స్థలంలేని వారి కొరకు కమ్యూనిటీ టాయిలెట్సును నిర్మించాలి. బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జన సంపూర్ణంగా రూపు మాపుటకు విస్తృత ప్రచారం, ఆరోగ్యమైన సూత్రాలు, తెలుపుతూ, సదస్సులు, సమావేశాలు, ఫిలిం ప్రదర్శనలు ఏర్పరచాలి.
4. <u>అక్టోబరు: మొదటి వారం</u> : అన్ని విద్యాలయాల్లో కనీస వసతులు – రక్షిత మంచినీరు, టాయిలెట్స్ విధిగా ఏర్పర్చాలి. అవసరమైన ఫర్నిచరు అవసరాలను తీర్చాలి. విద్యాలయాల ఆవరణలో నీడనిచ్చే లేక పూలుపూసే, మొక్కలను నాటి, వాటి రక్షణ భాద్యతలను ఆ స్కూలు హెచ్.యం. గార్కి అప్పగించాలి.
5. <u>నవంబరు : మొదటి వారం</u> : వివిధ కాలనీలలో పారిశుద్ధ్యం, పార్కుల అభివృద్ధి, డ్రైయిన్ల క్లీనింగ్, పార్కులలో బాల బాలికలకు వినోద విజ్ఞానాలతో కూడిన ఆట పరికరాలు ఏర్పాటు చేయాలి. కాలనీలలలో వారి కమిటీల మధ్య పోటీ ఏర్పర్చి, **1, 2, 3**వ ఉత్తమ కాలనీలకు ఒక లక్ష, రూ.**50,000/–**, రూ.**25,000/–**లు ఆ డివిజన్ లేక కాలనీకి ప్రోత్సాహం బోనస్సుగా యిచ్చి, ఆ సొమ్మును కాలనీ అభివృద్ధి అవసరాలకు ఉపయోగించుకునేందుకు వినియోగించాలి.
6. <u>డిశెంబరు : మొదటి వారం</u> :– అన్ని డివిజన్లలో ప్రజల వినియోగార్థం పఠనాలయాలు ఏర్పర్చాలి. వాటికి కేర్ టేకర్‌ను నియమించి పత్రికలను సరఫరా చేయాలి.

7. <u>జనవరి – 2007</u> : అన్ని డివిజన్లలో మహిళలకు, యువతులకు వివిధ వృత్తులలో శిక్షణాలయాలు ఏర్పాటు, వాటి నిర్వహణకు అనువైన ప్రదేశాల ఎంపిక, బోధకుల ఏర్పాటు, ప్రసూతి ఆసుపత్రులు, ఆయుర్వేద ఉచిత ఆసుపత్రుల నిర్వహణ, మందుల, పరికరాలు, సిబ్బంది వగైరా సమస్యలను పరిష్కరించాలి.

రాజీవ్ నగర్ ఆసుపత్రిని ''మినీ జనరల్ ఆసుపత్రిగా అభివృద్ధి చేయుటకు తక్షణ చర్యలు చేపట్టాలి. పాతబస్తీ ప్రాంతములో కె.బి.యన్.కాలేజి ప్రక్కన గల ఖాళీ స్థలంలో మినీ జనరల్ ఆసుపత్రిని నెలకొల్పుటకు చర్యలు ప్రారంభం కావాలి (వీటికి 2006-2007 బడ్జెట్‌లో కేటాయింపులు కలవు).

8. <u>ఫిబ్రవరి 2007 – జనవరి మొదటి వారం</u> : ఫిబ్రవరి మొదటి వారంలో యువజన మహోత్సవాలు యధావిధిగా నిర్వహించాలి.

9. <u>మార్చి 2007</u> : నగరంలో డాక్టర్లు, రోటరీ, లయన్సు, తదితర సేవా సంఘాల సహకారంతో రజతోత్సవ మెగా ఉచిత వైద్య శిబిరాలు, నగర వ్యాపితంగా, ఏడెనిమిది ప్రాంతాలలో ఏర్పర్చాలి. ప్రాంతాలు, ప్రదేశాలు నిర్ణయించవచ్చు. ఈ నెలతో యీ ఉత్సవాలను ముగించాలి.

   1. ఈ కార్యక్రమాల సక్రమ, సకాల నిర్వహణకు అవసరమైన ప్రాథమిక ఏర్పాట్లు, నిధుల కేటాయింపు, ప్రజా సేవా సంస్థల సహకారం సాధన కొరకు – ఒక సమర్థుడైన అధికారిని రజతోత్సవ అధికారిగా ప్రత్యేకించబడాలి.
   2. రానున్న నెలలో చేపట్టవలసిన కార్యక్రమాల అమలుకు అవసరమైన చర్యలు, ముందు నెల నుండీ చర్యలు ప్రారంభం కావాలి.
   3. నగరంలోని అన్ని సేవా సంస్థలు, ధార్మిక సంస్థల దాతల సహకారం పొందుటకు అన్ని విధాలైన చర్యలు చేపట్టాలి.
   4. కార్పొరేటర్లు అందరి వార్డు కమిటీల యొక్క పూర్తి సహకారం, భాగస్వామ్యం నెలకొల్పాలి.
   5. ప్రతి నెల రజతోత్సవ కమిటీ సమావేశమై కార్యక్రమాల నిర్వహణ, ఫలితాలు ప్రగతిని సమీక్షించి, అవసరమైన సవరణలు, చేర్పులు, మార్పులు చేయవలెను. ఇందుకు ఆ కమిటీని సంపూర్ణమైన అధికారం కల్గివుండుటకు ఆయా అవసరాలకుగాను యితర సిబ్బందికి విధులను కమీషనర్ అందుబాటులో వుంచాలి.

   పై కార్యక్రమాలు సాంప్రదాయ రీతిలో ప్రారంభించుటకు ముఖ్య అతిధులుగా – పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, మాజీ మేయర్లను, నగర ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను ఆహ్వానించుటకు నిర్ణయించడమైనది.

10. ఈ విస్తృత కార్యక్రమాల్లో అంతర్భాగంగా దిగువ ముఖ్యమైన హంశాలపై ప్రజలను చైతన్యపరచుటకు ప్రచార కార్యక్రమం చేపట్టాలి.

   1. సిటిజన్ చార్టరు, ప్రజల హక్కులు
   2. సమాచార చట్టం, ప్రజల హక్కులు – వీటి వివరాలకు ఒక లక్ష కరపత్రాలు ముద్రించి పంపకం చేయాలి.
   3. వీధి బాలల సంరక్షణ, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలన ఈ రంగంలో యిప్పటికే కృషి చేస్తున్న పలు సంస్థలకు పూర్తి సహకారం యివ్వాలి.

   బాల కార్మికులవలె, వీధి బాలలకు రక్షణ యిచ్చే నగరంగాను, బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జనను పూర్తిగా రద్దుచేసి, అందమైన, ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దుటకు రజతోత్సవ వేడుకలు ప్రయోజనం చేకూర్చాలి.

**74/138**–గత 8 నెలలుగా జరిగిన కౌన్సిల్ సమావేశాలలో అనేక హంశాలు ''ఆఫీసు రిమార్కుల'' కొరకు నివేదిస్తూ తీర్మానాలు చేస్తున్నాము. కాని ఆ హంశాలపై నెలలు గడుస్తున్నా ఆఫీసు రిమార్కులతో తిరిగ కౌన్సిల్‌కు నివేదించక నిర్లక్ష్యం చేస్తున్న ఆఫీసు ప్రవర్తనను నిరశిస్తున్నాము. ఇది కౌన్సిల్‌ను అగౌరవ పరుస్తున్నట్లుగా భావిస్తున్నాము. ఈ కారణాలతో ఆ విధంగా నివేదించగా అన్ని హంశాలపై ఆఫీసు రిమార్కులతో జులై నెలలో జరిగే కౌన్సిల్ సమావేశం ముందుంచాలని, ఇది కౌన్సిల్ గట్టి ఆదేశంగా స్వీకరించి వ్యవహరించాలని ప్రతిపాదన.

**75/139**–జె.యన్.యన్.యు.ఆర్.యం. నిధులు మంజూరయ్యాయి కనుక అన్నింటికన్నా ముందుగా పాతబస్తీ భూగర్భ మురుగునీటి పథకానికి టెండర్లు పిలిచి ఆగష్టులో శంఖుస్థాపన చేయించాలని తీర్మానిస్తూ ప్రతిపాదన.

**76/140**–సత్యన్నారాయణ రైల్వే ట్రాకు రోడ్డు అభివృద్ధికి, అందులో భాగంగా రెండు వంతెనల నిర్మాణానికి అత్యవసరంగా అంచనాలను రూపొందించి, అవసరమైన సాంకేతిక పాలనా అనుమతులు పొంది **2006** ఆగష్టులో ఆ పనులు ప్రారంభించటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా కమీషనర్‌ను ఆదేశిస్తూ ప్రతిపాదన.

శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు, **6**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–

**77/141**– **2006–2007** బడ్జెట్ అంచనాలలో పొందుపరచిన దిగువ రెండు పథకాలు :

**1)** కృష్ణా నదీ తీరాన అనుకూలమైన చోట హోల్‌సేల్ చేపల, రొయ్యల మార్కెట్టు ఏర్పాటు,

**2)** గవర్నర్‌పేటలోని గోవిందరాజుల మార్కెట్, మహంతీ మార్కెట్ స్థలములో పలు, అంతస్థుల భవనాలను నిర్మించుటకు ఖచ్చితమైన ప్లానులు, అంచనాలు, రూపొందించి **2006** ఆగష్టులో జరుగు కౌన్సిల్ సమావేశం నందు ఉంచవలసినదిగా కమీషనర్‌ను ఆదేశించుటకు,

**3)** పటమటలంక, రామలింగేశ్వర్ నగర్‌ను కలుపుతూ పటమటలంక రెండు లైన్ల వంతెన నిర్మాణానికి, ఏలూరు కాల్వపై మధురా నగర్ వద్ద రెండు లైన్ల వంతెన నిర్మాణానికి అవసరంగా అంచనాలు తయారు చేయించి కౌన్సిల్ ముందుంచాలని కోరుట.

రైవస్ కాల్వపై కార్మికపురం, సాంబమూర్తి రోడ్డును కలుపుచూ నిర్మిస్తున్న రెండు లైన్ల వంతెన పనులు దీర్ఘకాలంగా ఆలస్యం కావటం పట్ల కౌన్సిల్ తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేస్తూ ఒక నెలలోగా వంతెన పని పూర్తి చేయించుటకు కమీషనర్ గారు సమర్థవంతమైన చర్యలు తీసుకొనవలసినదిగా కోరుటకు, అగ్రిమెంట్ షరతులకు భిన్నంగా ఆలస్యం చేస్తున్న కాంట్రాక్టర్లపై తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదన.

**78/142**–నాలుగేండ్లుగా అసంపూర్తిగా మిగిలిన పటమట పంట కాలువ రోడ్డు పనులను, డివైడర్, సెంటర్ లైటింగ్ మొదలగు ఇతర పనులను సత్వరము పూర్తి చేయుటకు అవసరమైన చర్యలు చేపట్టవలసినదిగా కమీషనర్‌ను ఆదేశిస్తూ ప్రతిపాదన (ఈ రోడ్డు నిర్మాణానికి ఉడా, యం.పి. నిధులు నగరపాలక సంస్థ భాగస్వామ్యంతో ప్రారంభించినారు. ఆ ఏర్పాటును రద్దుచేసి మొత్తం వ్యయాన్ని కార్పొరేషనే భరించాలని).

శ్రీ డి.వి.రమణబాబు, **3**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

**79/143**–నగరంలోని వివిధ ప్రాంతాలలో రోడ్డు డివైడర్ల నిర్మాణం, వాటిలో పచ్చదనం పెంపొందించేందుకు కొందరు దాతలు, వ్యాపార సంస్థలు ముందుకు వస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతలో భాగంగా వారు చేస్తున్న సేవలు అభినందనీయం. అలాగే నగరపాలక సంస్థ మీద కొంత మేరకు ఆర్థిక భారం తగ్గుతుండటం గమనార్హం.

డివైడర్ల నిర్మాణం, పచ్చదనం పరిరక్షించే దాతలు, వ్యాపార సంస్థలు తమ పేర్లను డివైడర్లలో ప్రదర్శించుకునేందుకు నగరపాలక సంస్థ అనుమతి ఇస్తున్నది. ఈ విధంగా తమ సంస్థల పేర్లు ప్రదర్శించేందుకు ఏర్పాటు చేస్తున్న బోర్డుల పరిమాణం ఎంత ఉండాలి అనే విషయంలో ఎటువంటి నియమ నిబంధనలు లేవు. అందువల్ల ఒక్కొక్కరు ఒక్కో విధమైన పరిమాణంలో బోర్డులు పెడుతున్నారు. క్రమక్రమంగా ఈ బోర్డుల పరిమాణం భారీ స్థాయిలో పెరిగిపోతున్నాయి. దీన్ని నిరోధించేందుకు బోర్డుల పరిమాణంపై పరిమితి విధించటం, నియమ నిబంధనలు రూపొందించేందుకు తీర్మానం చేయుటకు ప్రతిపాదన.

**80/144– 2006–2007**లో బడ్జెట్ అంచనాలలో ఆమోదించబడిన దిగువ ప్రతిపాదనలు :

**1)** పటమట ప్రాంతం, **2)** సింగ్ నగర్ ప్రాంతంలో విద్యుత్ స్మశాన వాటికలు నిర్మించుటకు ఆ రెండు ప్రాంతాలలో మినీ కబేళాలు ఏర్పాటుకు అవసరమైన రిపోర్టును, అంచనాలను కమీషనర్ గారు తయారుచేసి రెండు నెలలలో పరిశీలనకై మంజూరుకు కౌన్సిల్ ముందుంచవలసినదిగా తీర్మానించుటకు.

శ్రీ దోనేపూడి శంకర్, **49**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

**81/145**–నగరంలోని మునిసిపల్ కార్పొరేషన్ ఆసుపత్రుల పని విధానాన్ని మెరుగుపరచవలసినదిగాను, ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, **45**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

**82/146– 45**వ డివిజన్ మధురానగర్‌లో మధ్య తరగతి, పేద ప్రజలు మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా నివసిస్తున్నారు. వర్షా కాలం వస్తుందంటే మా డివిజన్ ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, స్త్రీలు, పిల్లలు ఆందోళనకు గురి అవుతున్నారు. కారణం మా డివిజన్‌లో రోడ్లన్నీ **10** సంవత్సరాల క్రితం వేసినవి కావటం వలన రోడ్లు బాగా పాడైపోయి, గుంటలుపడి, వర్షంవస్తే రోడ్డుమీద నడవటానికి వీల్లేకుండా వర్షపు నీరు రోడ్లుమీద నిలువ వుండటమే. అక్కడ భూగర్భ డ్రైనేజి లేకపోవటం వలన పలు వీధులలో సైడు డ్రెయిన్లు కూడా లేక కనీసం కచ్చా డ్రెయిన్లు కూడా లేకపోవుట వలన యిండ్లలో వాడుకున్న మురికినీరు, వర్షం వచ్చినప్పుడు వర్షపు నీటితో రోడ్లు నిండిపోతాయి. పలు చోట్ల విద్యుత్ స్తంభాలుండి వాటికి లైట్లు లేక, అసలు కొన్ని చోట్ల విద్యుత్ స్థంభాలు లేక చీకటిలో దుర్భర జీవితం అనుభవిస్తున్నారు.

డివిజన్‌లో ఖాళీ స్థలాలు ఎక్కువ వుండుట వలన పిచ్చి చెట్లు గుబురుగా పెరిగి విష సర్పాలు తిరుగు చున్నవి. మురుగు నీరు మరియు వర్షపు నీరు యిళ్ళ ముందు రోడ్ల మీద నిలువ వుండుట వలన దోమలు, క్రిమికీటకాలు, వృద్ధిచెంది, పలు అంటువ్యాధులు వ్యాప్తిచెంది అనారోగ్యానికి గురి అవుచున్నారు. కొన్ని చోట్ల విష సర్పాలు యిళ్ళలోని వంట గదుల్లోకి, బెడ్ రూంలలోకి వస్తున్నాయి. కొన్ని చోట్ల మంచి నీళ్ళ పైపు లైన్లు లేకపోవుట వలన, డబ్బు కట్టిన వారికి కుళాయి కనెక్షన్లు యివ్వలేకపోవుట వలన డివిజన్ ప్రజలు త్రాగునీటికి పలు యిబ్బందులు పడుచున్నారు.

డా॥ కె.ఎల్.రావు రైల్వే స్టేషన్ రావటం వలన నగర మరియు యితర జిల్లాల నుండి ప్రజల రాకపోకలు ఎక్కువగా నున్నాయి.

కావున **45**వ డివిజన్‌కు జనరల్ బడ్జెట్‌తోపాటు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, వర్షాకాలం రాకముందే యుద్ధ ప్రాతిపదికన, లేనిచోట సైడు డ్రెయినులు, పాడైపోయిన రోడ్లను క్రొత్త రోడ్లుగాను, గుంటలుపడిన రోడ్లకు పాచ్ వర్కును, లేని చోట్ల వీధి దీపాలు మరియు మంచినీటి పైపు లైన్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, **23**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

**83/147**– గాంధీ నగర్‌లోని సర్‌విజ్జి స్విమ్మింగ్ పూల్‌లో కోచ్ ద్వారా (శిక్షణ ఇచ్చే కోచ్) పేరెంట్స్‌కు, పిల్లలకు ఇబ్బంది కల్గుతుంది. ప్రవర్తన శిక్షణ యిచ్చే అంశాలకు సంబంధించి నగరపాలక సంస్థ బయట వివిధ రూపాలలో చర్చ నడుస్తున్న నేపధ్యంలో స్విమ్మింగ్ పూల్ ప్రతిష్టను నిలిపేందుకు చర్యలు చేపట్టాల్సినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి అఫ్రీన్ సుల్తానా, **20**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

**84/148– 20**వ డివిజన్‌లో గల సంజీవయ్య కాలనీలో వాటర్ పైపు లైను లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుచున్నారు. ఆ రోడ్డుకు పైపు లైను వేసినచో అక్కడ నివాస ప్రజలు కొత్త కనెక్షన్ కొరకు రోజూ అడుగుచున్నారు. కావున ఆ రోడ్డుకు పైపు లైను నిర్మాణము చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కోరాడ రామ్మోహన రావు, **24**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :–

**85/149– 24**వ డివిజన్ జిమ్ బిల్డింగ్ వెనుక వైపు నివాస ప్రాంతం ప్రజలకి మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున జిమ్ బిల్డింగ్ వెనుక **12** సీట్ల మరుగుదొడ్లు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి యిద్దిపిల్లి శైలజ, 34వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

86/150- 34వ డివిజన్ పరిధిలో గల ఇంటి పన్నులు, టెలిఫోన్ బిల్లులు, కరెంట్ బిల్లులు మరియు ఇతర బిల్లులు కట్టుటకు ఇ-సేవ, కలరా హాస్పిటల్ వద్దకు వెళ్ళవలసి వస్తుంది. ఇక్కడ వుండే 3, 4 డివిజన్ల ప్రజలు చాలా ఇబ్బంది పడవలసి వస్తుంది. ఈ ఏరియా ప్రజలకు రవాణా ఛార్జీలు, మరియు చాలా సమయము కేటాయించవలసి వస్తుంది. అందువలన మా డివిజన్ పరిధిలో అన్నపూర్ణా దేవి మునిసిపల్ స్కూల్ నందు వాటర్ బూస్టర్ ఉన్నది. దానిపై శ్లాబ్‌వేసి ఇ-సేవ కేంద్రం ఏర్పాటు చేసినట్లయితే, మినీ ఇ-సేవ కేంద్రంగా ప్రజలకు అందుబాటులో వుండేటట్లు గమనించి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

ది.26-06-2006 సోమవారము మధ్యాహ్నము గం.2.00లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

87/151- విజయవాడ నగరపాలక సంస్థ, నగరములోని చెత్తను సేకరించుటకు, రవాణా చేయుటకును మొదలగు పారిశుధ్య కార్యక్రమములు కార్పొరేషన్ వారి శానిటేషన్ వాహనములు మరియు వారి సిబ్బందిచే నిర్వహించుట జరుగుచున్నది.

శానిటేషన్ విభాగములో ప్రస్తుతము ఉన్న వనరులు సరిపోవనందున మరియు సరియైన వాహన వినియోగం లేని కారణముగా, సామర్థ్యం పెంచుట కొరకు, ఈ క్రింది విషయములలో సత్ఫలితాలు పొందుటకు అవుట్-సోర్స్ చేయుటకు సంకల్పించడమైనది.

1) ప్రస్తుతం ఉన్న వ్యవస్థలో పూర్తి సామర్థ్యం గల సేవలందించుటకు
2) 100% వాహనం సామర్థ్యంను ఉపయోగించుకొనుటకు
3) ఇంధన సామర్థ్యం పెంచుటకు (కార్పోరేషన్ వాహనములకు)
4) నగర పౌరులకు సక్రమముగా పూర్తి సామర్థ్యముతో సేవలు అందించుటకు
5) వాహన నిర్వహణ మరియు మరమ్మత్తులకు అగు ఖర్చును తగ్గించి విజయవాడ నగరపాలక సంస్థకు డబ్బును ఆదా చేయుటకు.

ఈ పథకము విశాఖపట్నం నగరపాలక సంస్థలో చేపట్టి గత కొన్ని సంవత్సరములుగా విజయవంతముగా కొనసాగించుచున్నందున (సత్ఫలితాల బాటలో) మరియు పైన తెలుపబడిన ఫలితములు సాధించినందున, పై ప్రతిపాదన విషయముపై నగరపాలక సంస్థలోని కొందరు అధికారులు, అనుభవము గల సీనియర్ ఫ్లోర్ లీడర్స్, సీనియర్ కౌన్సిలర్లు మరియు స్థాయి సంఘ సభ్యులచే ఒక టీమును ఏర్పాటు చేసి, సదరు టీము విశాఖపట్నం నగరపాలక సంస్థలో అమలుపరుస్తున్న ఈ పథకమును క్షుణ్ణముగా పరిశీలించి వచ్చిన పిదప, పై పథకమును విజయవాడ నగరపాలక సంస్థలో కూడా అమలుపరుచుటకు అమోదించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరడమైనది. అందుపై కౌన్సిల్ వారు తీర్మానం నెం. 950 తేది.3.3.2006 ననుసరించి ది.21.05.2006 న గౌరవ మేయర్ గారి అధ్యక్షతన డిప్యూటి మేయర్ మరియు అన్ని పార్టీల ఫ్లోరు లీడర్లు తో ఆడహక్ కమీటీ విశాఖపట్నం నగరపాలక సంస్థ లో అమలవుతున్న అవుట్ సోర్సింగ్ ను పరిశీలించడమైనది.

కావున శానిటేషన్ వాహనముల ఆపరేషన్ మరియు మెయిన్‌టెనెన్స్ (O&M) నిమిత్తము 3 సంవత్సరములకుగాను రూ.8,56,33,945.75 లకు మొదటి సంవత్సరమునకుగాను రూ.2,69,57,805.00 లకు, రెండవ సంవత్సరమునకు రూ.2,86,26,165.25 లకు మరియు 3వ సంవత్సరమునకు రూ.3,00,49,975.50 రేట్లకు శ్రీ జె.నీలకంటేశ్వర రావు గారికి ఇచ్చుటకుగాను పరిపాలన ఆమోదము మరియు బిడ్ ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

<u>శ్రీ మాగంటి వెంకట నరసింహారావు, **17**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> **:–**
విజయవాడ నగరము నందు గల బందరు రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు) నందు రెండవ ఫేజ్ నందు అనేక మద్య తరగతి ప్రజలు నివసించుచున్నారు. వారి ఇబ్బందులను దృష్టినందు ఉంచుకొని **90'** అడుగులకు రోడ్డు విస్తరణను పరిమితం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>విజయవాడ నగరపాలక సంస్థ ''కౌన్సిల్'' వారి తీర్మానమునకు నకలు</u>

<u>తీర్మానము నెం.**134**</u> <u>తేది: **26-06-2006**</u>.

<u>అంశము</u> **:**

<u>శ్రీ జి.కోటేశ్వర రావు, **29**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> **:–**
విద్యాధరపురం హిందూ శ్మశాన వాటిక లోతట్టుగా ఉండుట వలన చిన్నపాటి వర్షంవస్తే వర్షపు నీరు నిల్చిపోతున్నది. ఆ సమయంలో వచ్చే శవాలను పూడ్చిపెట్టడం ఇబ్బందిగా ఉంటుంది. అలాగే ఖననం చేయుటకు ఒక్క షెడ్ మాత్రమే ఉన్నది. కావున ఈ శ్మశాన వాటికలో మెరకచేసి, అదనపు షెడ్స్ నిర్మాణం చేయుటకు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

<u>తీర్మానము</u>:– ప్రతిపాదన ఆమోదించడమైనది.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

<u>విజయవాడ నగరపాలక సంస్థ ''కౌన్సిల్'' వారి తీర్మానమునకు నకలు</u>

<u>తీర్మానము నెం.**136**</u> <u>తేది: **26-06-2006**</u>.

<u>అంశము</u> **:**
<u>శ్రీ జి.కోటేశ్వర రావు, **29**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> **:-**
**29**వ డివిజన్ రామరాజ్య నగర్ ఉన్నత పాఠశాలకు లేబర్ కాలనీలో నూతన భవనం నిర్మించిన సందర్భముగా ఆ పాఠశాలకు మాజీ కౌన్సిలర్ మరియు మాజీ శాసన సభ్యులు ''కీ॥ శే॥ ఉప్పలపాటి రామచంద్ర రాజు మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల'' గా నామకరణం చేయాలని కోరుతూ తీర్మానించుటకు ప్రతిపాదన.

<u>తీర్మానము</u> **:-** ప్రతిపాదన ఆమోదించడమైనది.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

ది.26-06-2006 సోమవారము మధ్యాహ్నము గం.2.00 లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

<u>సభ్యుల హాజరు</u>

1. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్,
   డిప్యూటీ మేయరు.
2. శ్రీమతి కాజ సరోజ
3. శ్రీ దోనేపూడి కాశీనాథ్
4. శ్రీ కోరాడ రామ్మోహన రావు
5. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
6. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
7. శ్రీ బోయి సత్యబాబు
8. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
9. శ్రీ చిగురుపాటి బాబూరావు
10. శ్రీమతి మురిపాల సత్యవతి
11. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

సభకు డిప్యూటీ మేయరు శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్ గారు అధ్యక్షత వహించిరి.
కోరంలేనందున సభను వాయిదా వేయడమైనది.

★★★

<u>ది:26-06-2006 సోమవారము మధ్యాహ్నము గం.2.00లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశము వాయిదా అనంతరము, ది.05-07-2006 బుధవారము మధ్యాహ్నము 2.00లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్</u>

<u>సభ్యుల హాజరు</u>

1. శ్రీమతి తాడి శకుంతల,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీ వెంకట సత్యనారాయణ
4. శ్రీ ముసునూరు సుబ్బారావు
5. శ్రీమతి అన్నే ప్రసన్న
6. శ్రీమతి నల్లూరి ఉషారాణి
7. శ్రీమతి కోనేరు రమాదేవి
8. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
9. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
10. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
11. శ్రీమతి కోగంటి విమలకుమారి
12. శ్రీ ఉమ్మడిశెట్టి బహుదూర్
13. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
14. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
15. శ్రీమతి కాజ సరోజ
16. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
17. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
18. శ్రీ అడపా శేషగిరి
19. శ్రీ దోనేపూడి కాశీనాథ్
20. శ్రీ కోరాడ రామ్మోహన రావు
21. శ్రీ బుద్దా జగన్నాథం
22. శ్రీ యలకల చలపతి రావు
23. శ్రీ ఖాదర్
24. శ్రీ పత్తి నాగేశ్వర రావు
25. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
26. శ్రీ తాజ్‌నోత్ దాసు
27. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
28. శ్రీమతి కోళ్ల సుధారాణి
29. శ్రీ షేక్ కరిముల్లా
30. శ్రీమతి సుఖమంచి శైలజ
31. శ్రీమతి చిలకా సలోమి
32. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
33. శ్రీ బోయి సత్యబాబు
34. శ్రీ మహదేవు అప్పాజీరావు
35. శ్రీ నూకల నాగేశ్వర రావు
36. శ్రీమతి మల్లికా బేగం
37. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
38. శ్రీ కునుకు రాజశేఖర్
39. శ్రీమతి వీరమాచినేని లలిత
40. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
41. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
42. శ్రీ సామంతపూడి నరసరాజు
43. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
44. శ్రీ మీసాల రాజేశ్వర రావు
45. శ్రీ దోనేపూడి శంకర్
46. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
47. శ్రీ ఎరుబోతు రమణారావు
48. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
49. శ్రీ గోగుల రమణారావు
50. శ్రీ చిగురుపాటి బాబూరావు

కో-ఆప్టెడ్ సభ్యులు:-

51. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
52. శ్రీమతి మురిపాల సత్యవతి
53. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి
54. శ్రీమతి చలపాటి లలితాదేవి
55. శ్రీమతి కడియం చారమ్మ
56. శ్రీ మునీర్ అహ్మద్

సభకు మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు అధ్యక్షత వహించిరి.

**1/65** – ధృవపరచడమైనది.
**2/66** – ప్రశ్నలు – జవాబులు
**3/67** – విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది.
**4/68** – విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది.
**5/69** – విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది.
**6/70** – విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది.
**7/71** – విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది.
**8/72** – విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది.

**9/73** – పూర్తి సమాచారముతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**10/74**– ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**11/75**– ప్రతిపాదన యందు పేర్కొనబడిన సిబ్బంది 1వ అంశము నుండి 13వ అంశము వరకు గల ఉద్యోగులను నియమించుటకు ప్రభుత్వాన్ని కోరుతూ 14వ అంశము మరియు 15వ అంశములలో గల సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిపై నియమించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**12/76** – ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**13/77**– విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రూ.300/-లు ఇంటి పన్ను చెల్లించుచున్న నివాసిత గృహములకు మంచినీటి కుళాయి కనెక్షన్ నిమిత్తం డొనేషన్, రోడ్డు మార్జిన్ కటింగ్ ఛార్జీలు కలిపి రూ.1,225/-లుగాను, మరియు అన్ని నివాసిత కనెక్షన్‌లకు డొనేషన్ మొత్తములో 25% తగ్గించి మిగిలిన మొత్తములను ఏక కాలములో చెల్లించి మంచినీటి కుళాయి కనెక్షన్ పొందవలసినదిగాను, ఈ సదుపాయమును ది.31-07-2006 వరకు వర్తింపజేయవలసినదిగా తీర్మానించడమైనది.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.06-07-2006 గురువారము మధ్యాహ్నము గం.2.00 లకు వాయిదా వేసినట్లుగా సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

వాయిదా అనంతరము, ది.06-07-2006 గురువారము మధ్యాహ్నము 2.00లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

1. శ్రీ ఇజ్జాడ అప్పల నాయుడు,
2. శ్రీమతి అఫ్రీన్ సుల్తానా
3. శ్రీ యలకల చలపతి రావు,
4. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
5. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్ మరియు

నల్గురు ఎక్స్-అఫిషియో సభ్యులు మరియు కో-ఆప్టెడ్ సభ్యులు: శ్రీ కోరాడ విజయ కుమార్ శ్రీమతి చలపాటి లలితా దేవి మరియు శ్రీమతి కడియం చారమ్మ మినహా మిగిలిన సభ్యులందరూ సభకు హాజరైనారు.

**14/78** – విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది.
**15/79** – విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది.
**16/80** – విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది.
**17/81** – విద్యా కమిటీకి రిఫర్ చేయడమైనది.

**18/82** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**19/83** – రికార్డు చేయుచూ వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.
**20/84** – రికార్డు చేయుచూ వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**21/85** – రికార్డు చేయడమైనది.
**22/86** – రికార్డు చేయడమైనది.

**23/87** – ఈ అంశమును స్థాయీ సంఘము వార్కి రిఫర్ చేయడమైనది.

**24/88** – ప్రతిపాదన స్పష్టత లేదని తీర్మానం అవసరం లేదని భావించడమైనది.

**25/89**– ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**26/90** – రజతోత్సవ కమిటీకి రిఫర్ చేయడమైనది.

**27/91** – కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.
**28/92** – రజతోత్సవ కమిటీకి రిఫర్ చేయడమైనది.

**29/93** – ప్రతిపాదన ఆమోదించుతూ **'4'** రోడ్ల కూడలిలో మాత్రమే యస్.వి.ల్యాంప్స్ వేయవలసినదిగా తీర్మానించడమైనది.

**30/94** – అడ్‌హాక్ కమిటీకి రిఫర్ చేయడమైనది. టెండరు ప్రకియను నిలుపుదల చేయుచూ తీర్మానించడమైనది.

**31/95** – నగరపాలక సంస్థ వాణిజ్య సముదాయంలో కొన్ని సంవత్సరములుగా ఖాళీగా వున్న షాపులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి వాటిని భర్తీ చేయుటకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**32/96** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

మెజారిటీ సభ్యుల ఆమోదముతో సభను ది.**07-07-2006** శుక్రవారము మధ్యాహ్నము గం.**3.00** లకు వాయిదా వేసినట్లుగా సభాధ్యక్షుల వారు ప్రకటించినారు.

<u>వాయిదా అనంతరము, ది.**07-07-2006** శుక్రవారము మధ్యాహ్నము **3.00**లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్</u>

1. శ్రీ వెంకట సత్యనారాయణ
2. శ్రీ ఇజ్జాడ అప్పల నాయుడు,
3. శ్రీమతి కోనేరు రమాదేవి
4. శ్రీ మాగంటి వెంకట నరసింహారావు
5. శ్రీ గోగుల రమణా రావు
6. శ్రీ బి.హెచ్.యస్.వి. జానారెడ్డి

మరియు

నల్గురు ఎక్స్-అఫిషియో సభ్యులు మరియు కో-ఆప్టెడ్ సభ్యులు: శ్రీ సంపర రామమోహన రావు, శ్రీ కోరాడ విజయ కుమార్, శ్రీమతి చలపాటి లలితా దేవి మినహా మిగిలిన సభ్యులందరూ సభకు హాజరైనారు.

★★★

**33/97 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**34/98 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**35/99 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**36/100 –** బి.సి. కులములకు చెందిన వారికి మున్సిపల్ కార్పొరేషన్ షాపుల కేటాయింపులలో ప్రాధాన్యత ఇవ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

**37/101 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**38/102 –** ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటీకి రిఫర్ చేయడమైనది.

**39/103 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**40/104 –** కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**41/105 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**42/106 –** ఆఫీసు వారి రిమార్కులను కోరుతూ తీర్మానించడమైనది.
**43/107 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**44/108 –** వార్డు కమిటీ బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**45/109 –** ప్రతిపాదన ఆమోదించుచూ వార్డు కమిటీ నిధుల నుండి పనిని చేపట్టవలసిందిగా తీర్మానించడమైనది.
**46/110 –** ప్రతిపాదన ఆమోదించుచూ వార్డు కమిటీ నిధుల నుండి పనిని చేపట్టవలసిందిగా తీర్మానించడమైనది.
**47/111 –** ప్రతిపాదన ఆమోదించుచూ వార్డు కమిటీ నిధుల నుండి పనిని చేపట్టవలసిందిగా తీర్మానించడమైనది.

**48/112 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**49/113 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**50/114 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**51/115 –** నగరములో ఉన్నటువంటి రబ్బిష్ రోడ్లను నిర్మించుటకు కమీషనర్ గారికి అధికారమిస్తూ తీర్మానించడమైనది.

**52/116 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**53/117 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**54/118 –** తెల్ల రేషన్ కార్డు ఉన్నటువంటి వారికి ఉచితముగా జనన మరణ ధృవపత్రాలను ఇచ్చుటకు ఆమోదించుచూ తీర్మానించడమైనది.

**55/119 –** వాయిదా వేయడమైనది.

**56/120 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**57/121 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**58/122 –** నగరపాలక సంస్థ వాణిజ్య సముదాయములలో కొన్ని సంవత్సరములుగా ఖాళీగా వున్న షాపులను ప్రత్యేక దృష్టితో పరిశీలించి వాటిని భర్తీ చేయుటకు కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**59/123 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
పై అంశముపై సి.పి.యం. మరియు టి.డి.పి. సభ్యులు వాకౌట్ చేసినారు.

**60/124** – ప్రతిపాదన ఆమోదించుచూ వార్డు కమిటీ నిధుల నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**61/125** – వార్డు కమిటీ నిధుల నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**62/126** – వార్డు కమిటీ నిధుల నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**63/127** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**64/128** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**65/129** – వార్డు కమిటీ నిధుల నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**66/130** – వార్డు కమిటీ నిధుల నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**67/131** – వార్డు కమిటీ నిధుల నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**68/132** – వార్డు కమిటీ నిధుల నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**69/133** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**70/134** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**71/135** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**72/136** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**73/137** – ఆమోదించుతూ రజతోత్సవ కమిటీకి రిఫర్ చేయడమైనది. వివిధ గౌరవ సభ్యుల నుండి వ్రాత పూర్వకముగా వచ్చు సూచనలను రజతోత్సవ కమిటీకి రిఫర్ చేయడమైనది.

**74/138** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**75/139** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**76/140** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**77/141** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**78/142** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**79/143** – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు కమిటికి రిఫర్ చేయడమైనది.

**80/144** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**81/145** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**82/146** – డివిజన్‌కు ప్రత్యేక బడ్జెట్ కేటాయించుటకు ప్రొవిజన్ నందు అవకాశం లేనందున ప్రతిపాదన తిరస్కరించడమైనది.

**83/147** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**84/148** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**85/149** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**86/150** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**87/151** – తీర్మానము నెం.**950**, ది.**03-03-2006**న మేయరు గారి అధ్యక్షతన ఏర్పడిన ఆడ్‌హక్ కమిటీ వారి యొక్క రిపోర్టును తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది.

మేయరు గారి ప్రకటనతో సభ ముగిసినది.

| | |
|---|---|
| **(సం.)** ఇ.అశోక్ మౌర్య, | **(సం.)** తాడి శకుంతల, |
| సెక్రటరీ ఇన్‌ఛార్జి, | మేయరు మరియు సభాధ్యక్షులు, |
| విజయవాడ నగరపాలక సంస్థ. | విజయవాడ నగరపాలక సంస్థ. |

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.